# గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం

మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కాలేజీలో దారుణం..

అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్..




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం\ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 05 జనవరి 2025 | పేజీలు-18


## ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతా ప్రమాణాలపై
# అవగాహన కల్పించాలి




**రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



**గద్వాల జనవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని,ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని,దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా - మిగతా2లో


## రాష్ట్రంపై పోలవరం ప్రాజెక్టు ప్రభావంపై
# నివేదిక రూపోందించాలి



**హైదరాబాద్**

జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం తెలంగాణ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు - మిగతా3లో

## చైనాలో హెచ్‌ఎంపీవీ
# వైరస్ వ్యాప్తి



**హైదరాబాద్**

చైనాలో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ విస్తరిస్తున్నది. దాంతో పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో జనం చేరుతున్నారు. రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ వైద్యారోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఇప్పటి వరకు - మిగతా3లో

# ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలి

-మొదటిపేజీ తరువాయి

మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై వేదుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పాఠశాలలు,జూనియర్ కళాశాలల విద్యార్థులకు రొడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ %డ% బీ,పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ,విద్యాశాఖ,రొడ్డు భవనాలు,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని,స్థానిక మంత్రులు,ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.



రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని,వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి మాసంతం వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు వారి ప్రాణాలను రక్షించేందుకు తక్షణం చర్యలు చేపట్టే విధంగా ఒక ప్రణాళిక ఉండాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి,ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను గుర్తించి,అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ,పంచాయతీ రోడ్లు,జాతీయ రహదారుల్లో అవసరమైన స్థలాలలో సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ ప్రగతి, ఏపీ డి నర్సింలు, రవాణా శాఖ,విద్యాశాఖ సహాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంలో విషప్రయోగం

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో దారుణం జరిగింది. భూ వివాదంలో ప్రత్యర్థి అడ్డు తొలగించుకోవాలని మద్యంలో విషం కలిపి హత్యాయత్నం చేసారు. జగదేవ్ పూర్ (మం) తిమ్మాపూర్ లో ఘటన జరిగింది. గ్రామానికి చెందిన నర్సింహులు, గోపి మధ్య పొలం బాట విషయంలో గత కొన్నాళ్లుగా గొడవనడుస్తోంది. నర్సింహులుని చంపేస్తే సమస్య ఉండదని భావించి నర్సింహులు వీక్ నెస్ పై గోపి కన్నేసాడు. పొలం వద్ద నర్సింహులు గుడిసెలో మద్యం బాటిల్లో గడ్డిమందు కలిపి పెట్టి వెళ్లిపోయాడు. బాటిల్లో మద్యం చూసి తన మామ, బంధువుకి ఫోన్ చేసి పిలిచి నర్సింహులు మద్యం తాగాడు. మద్యం తాగిన కాసేపటికే తీవ్రమైన వాంతులతో ముగ్గురు ఆసుపత్ఇరలో చేరారు. మద్యంలో విషప్రయోగం జరిగినట్టు డాక్టర్లు వెల్లడించారు. గోపిపై అనుమానంతో బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. యాదగిరిగుట్టలో తలదాచుకున్న గోపిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

## కడియంపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా

**జనగామ :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పై కడియం శ్రీహరి బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నాదు జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అయనపంపిణీ చేసారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల శ్రమ,పార్టీ జండాతో స్టేషన్ ఘనపూర్ లో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిండు. కడియం శ్రీహరి నీకు సిగ్గు,శరం ఉంటే మా పార్టీ భిక్షతో గెలిచిన నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా. మా నాయకులు,ప్రజలు నీకు గోరి కడతారని అన్నారు. కడియం శ్రీహరి నీకు బిక్ష పెట్టిన కేసీఆర్ పై అవాకులు చవాక్కులు పేలుతున్నావు. ఖబాడ్దార్ బిడ్డ స్టేషన్ ఘనపూర్ ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీకు బుద్ధి చెబుతారు. పొద్దు తిరుగుడు పువ్వు లాగా పార్టీలు మారే నువ్వు కెసిఆర్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## కోరుట్ల, మెట్పల్లిలలో దొంగల హల్ చల్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కోరుట్ల,మెట్ పల్లి పట్టణాలలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న పలు దుకాణాలలో షట్టర్లు పైకి లేపి దొంగలు నగదును ఎత్తుకెళ్లారు.పట్టణంలోని ప్రధాన చౌరస్తా అయిన పాత బస్టాండ్ వద్ద రెండు షాపులలో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. దుకాణంలో ఉన్న చిల్లర నగదును దొంగలు ఎత్తుకెళ్లారు.అలాగే కోరుట్ల పట్టణంలో మూడు దుకాణాలలో చోరీకి పాల్పడి 10 వేల నగదు అపహరించుకుపోయారు.గత రెండు మూడు నెలలలో రెండు మూడుసార్లు దొంగతనాలు జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీస్తున్నారు.పట్టణ నడిబొడ్డున జాతీయ రహదారి కానుకొని దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.పోలీసుల పెట్రోలింగ్ పెంచి,దొంగతనాలు జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల పుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## కెసిఆర్ తో పాటు హరీష్ రావు కూడా జైలుకి వెళ్లాల్సిందేనని

**జనగామ :** చిల్పూర్ మండలం మల్కాపూర్ లో గ్రామస్తులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన కల్వకుంట్ల కుటుంబం, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాల పాలనలో... కొత్త రకమైన అవినీతికి తెరలేపింది. సాక్షాత్తు కేసీఆర్ బిడ్డ.. లిక్కర్ కుంభకోణంలో ఎన్ని రోజులు తీహార్ జైల్లో ఉందో అందరికీ తెలిసిందే.

## గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం సృష్టించింది. అమ్మాయిల టాయిలెట్స్‌లో శనివారం మొబైల్‌తో వీడియోలు రికార్డు చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయంపై కాలేజ్ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. కాలేజీ ఎదుట విద్యార్థినులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అదే కాలేజీలోని థర్డ్ ఇయర్ స్టూడెంట్ సిద్ధార్థ్‌గా గుర్తించారు. బ్యాక్‌లాగ్ పరీక్ష రాసేందుకు వచ్చిన సమయంలో వాష్‌రూంలో మొబైల్ కెమెరా పెట్టినట్లుగా నిందితుడు ఒప్పుకున్నాడని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడి నుంచి వీడియో స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థినుల స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. కాగా, నిందితుడిని కఠిన శిక్ష పడేలా చూస్తామని డీఎస్పీ ఇచ్చిన హామీతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

## రాష్ట్రంపై పోలవరం ప్రాజెక్టు ప్రభావంపై నివేదిక రూపొందించాలి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని అధికారులు వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు తెలియజేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ జనాభాలో 55 శాతం బీసీలే..

-మొదటిపేజీ తరువాయి

ఇందులో 98 శాతం మేర వివరాలు సేకరించారు. ఇందులో 55 శాతం మేర బీసీలు ఉన్నట్టు తెలిసింది. మిగతా 45 శాతం ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ఇతరులు ఉన్నట్టు సమాచారం. ఇక కులగణన సర్వేకు సంబంధించి అన్ని వివరాలతో కూడిన పూర్తిస్థాయి రిపోర్టును త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయనుంది.

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి..

-మొదటిపేజీ తరువాయి

హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని.. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారంతా సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. కొవిడ్ మహమ్మారి తర్వాత చైనాలో హ్యూమన్ మెటాన్యూమో వైరస్ కేసులు భారీగా రికార్డవుతున్నాయి. బాధితులతో దవాఖానలు కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉండగా.. కొవిడ్-19 తర్వాత హెచ్ఎంపీవీ రూపంలో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా భయాందోళనలు నెలకొన్నాయి. హ్యూమన్ మెటాన్యూమో వైరస్‌ను తొలిసారిగా 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తదితర లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా సమస్యలకు దారి తీస్తాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. అయితే, హ్యూమన్ మెటాన్యూమో వైరస్‌పై ఆందోళన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య సంస్థ డైరెక్టర్ అతుల్ గోయెల్ పేర్కొన్నారు. వైరస్ దేశంలోకి ప్రవేశించలేదని.. అయితే, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చైనాలో వ్యాపిస్తున్న ఈ వైరస్ పట్ల ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



గద్వాల జనవరి04(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, దేవాలయంలో అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు ఎమ్మెల్యేకు వినిపించి వివరించారు.

## రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్ ను కలిసిన

- మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్



అలంపూర్,జనవరి 04(ప్రజా జ్యోతి):

రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ డాక్టర్ టి.కే.శ్రీదేవిని జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా అల్లంపూర్ మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్ శనివారం హైదరాబాదులోని సిడిఎంఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అలంపూర్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యల గురించి కమిషనర్ కు వివరించినట్లు చైర్మన్ తెలిపారు. ప్రధానంగా పెండింగ్ బిల్లులు,మున్సిపల్ కార్మికులను(దినసరి వేతన కార్మికులు) ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయంపై గత నాలుగు సంవత్సరాలుగా కోరుతున్నట్లు తెలిపారు. ఇదే విషయం పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులకు నిధులను మంజూరు చేసి అలంపూర్ అభివృద్ధికి తోడ్పాడతానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అందుకు చైర్ పర్సన్ సిడిఎంఏ డాక్టర్ టి.కే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణాల్లో అందే విద్య నేడు అక్షర పాఠశాల లో లభ్యం

- మండలంలో మొదటి స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభం



జగదేవపూర్: 04 డిసెంబర్ (ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో శనివారం నాడు వచ్చే 2025 - 26 విద్యా సంవత్సరం కు గాను నూతన ఆదర్శ తరగతి గదిని మండల ఎమ్. ఈ .ఓ మాధవరెడ్డి మరియు కాంప్లెక్స్ హెచ్. ఎమ్ సైదులు తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన విద్య విధానాన్ని కొనసాగించడం గొప్ప విషయమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలలు కూడా మరాల్సిన అవసరం ఉంది అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ కు అనుగుణంగా విద్యా వ్యవస్థ మారుతుంది కాబట్టి ప్రతి ఒక్క పాఠశాల మరాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. జగదేవపూర్ లో ఈ ప్రొపెల్ అత్యాధునిక సిస్టం అక్షర పాఠశాల వాళ్ళు తీసుకోవడం సంతోషం అని యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు డిజిటల్ విధానంలో విద్యా నేర్చుకోవాలి అనేది రానున్న రోజుల్లో తప్పనిసరి అన్నారు. కరెస్పాన్డెంట్ రామస్వామి మాట్లాడుతూ అక్షర పాఠశాల యాజమాన్యం విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం కట్టుబడి ఉంది అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని అధునాతన సాంకేతిక విద్యావిధానం వైపు అడుగులు వేయాలని అన్నారు. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు మొగుతాయి కాబట్టి అలాగే విద్యార్థుల బావిషత్తు కోసం తల్లిదండ్రులు కూడా పాఠశాల యాజమాన్యం తో కలిస్తేనే మనం విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడానికి అవకాశం ఉంది అని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కు తోడ్పాటు అందించాలి అన్నారు. మారుతున్న పోటీ ప్రపంచంలో భాగంగా మనం కూడా మారాలని తెలిపారు. పట్టణాల్లో అందించే విద్య అక్షర పాఠశాల లో అందించడానికి జయమాన్యం సిద్ధమైంది అని తెలిపారు. అక్షర పాఠశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల కు శిక్షణ నైపుణ్యాన్ని నేర్పించి ముందుకు సాగుతుంది అన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు జయమాన్యం తో కలిస్తేనే విద్యార్థుల కు మంచి విద్యా అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాన్డెంట్ రామస్వామి , ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఇంచార్జి రేణుక , ప్రొపెల్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి ఉదయ్ ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కార్తీక సేవలు అభినందనీయం ఘనంగా కత్తి కార్తీక జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు







దుబ్బాక,ప్రజా జ్యోతి

దుబ్బాక నియోజకవర్గంలోని పేద ప్రజలకు తన స్వంత ఖర్చులతో కత్తి కార్తీక గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని టిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్,ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, ఐ జెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ యాదవరం భాస్కర్ గౌడ్,మానవ హక్కుల సంఘం మెంబర్ అహోబిలం వెంకటేశ్వర్లు, అన్నారు.శనివారం దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా కత్తి కార్తీక గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా గర్భిణీ స్త్రీలకు మహాలక్ష్మి కానుక, తొలిసురు ఆడ బిడ్డకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లుతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో ఆమె విశేష జనాదరణ పొందుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సచిన్, కర్ణాకర్ శ్రీనివాస్, నవీన్ రాజు, నక్క బాలరాజ్, కుర్ర సుధాకర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి మూర్తి నరేష్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండమీది మల్లయ్య దుబ్బాక పరశురాములు , గుర్రాల శేఖర్ ,తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటాలి



- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్



నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఈనెల 4 తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ కోరారు. జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. 30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**- రోడ్డు భద్రత నియమాలను జిల్లాలో పక్కగా అమలు చేస్తాం**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లాల కలెక్టర్లని ఎస్పీలని, రవాణాశాఖ అధికారులను మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు రవాణా అధికారులతో రోడ్డు భద్రతా పరిరక్షణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించగా. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ. కొత్త సంవత్సరం ఒకటి జనవరి 2025 నుండి ఈనెల 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర



ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంత్రికి, తెలిపారు. ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించి, జిల్లాలో పౌరులు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేర్పడతామని మంత్రికి, కలెక్టర్ తెలియజేశారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం ,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేస్తామని మంత్రికి, కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు:షి టీమ్ పోలీసులు

**- మోమినాపూర్ గ్రామంలో విద్యార్థులకు పలు సామాజిక అంశాల పట్ల అవగాహన**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి04:

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రోజు మద్దూర్ మండలంలోని మోమినాపూర్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు,సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని,చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై




తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి ,జనవరి 4 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల మార్చల గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేన్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు అధైర్య పడొద్దు అండగా ఉంటానని 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కార్యకర్తల ద్వారా అందజేశారు అదేవిధంగా మార్చల గ్రామానికి చెందిన యువ నాయకుడు తాండ్ర తిరుపతి 2 వేల రూపాయలు అందజేశారు అనంతం గ్రామ పెద్దలు హుస్సేన్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసనిచ్చారు. అందజేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సునీత



వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష మల్లేష్, మాజీ వార్డు సభ్యులు కంకల శ్రీశైలం, డొక్కా లింగం, సీనియర్ నాయకులు పాపయ్య, యువజన నాయకులు కిషోర్, నిజాముద్దీన్, ఓర్స గిరి , గణేష్, ఉన్నారు.

## శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు





మనోహరాబాద్, జనవరి 04 ( ప్రజా జ్యోతి)

కఠోరమైన నియమ నిబంధనలతో మండల దీక్ష పూర్తి చేసుకొని ఈ శనివారం,జగ్గ ప్రభాకర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో, శ్రీ కాలకంటి బంగారమ్మ అమ్మవారి ఆలయంలో ఈరుముడి కట్టుకొని శబరిమల శ్రీ అయ్యప్పకు ఈరుముడి సమర్పించి స్వామి వారిని దర్శించుకొనడానికి బయలుదేరడం జరిగింది. గత 20 సవస్తరములుగా ( సుమారు 06 సం: సివిల్ దర్శనం, 14 సం.ల నుండి అయ్యప్ప మాలలో)స్వామి వారి దర్శనానికి వెళ్లడం జరుగుతుంది. స్వామి వారి దీక్ష తీసుకోవడం వలన శారీరక రుగ్మతలతో పాటు మానసిక రుగ్మతలు తొలగుతాయని నా పూర్వకంగా తెలియజేస్తున్నాను. కాబట్టి ఓపిక తెచ్చుకొని ప్రతివారును తప్పకుండా మాలధారణ చెయ్యాలని కోరుతున్నాను. ఈరుముడి కట్టుకున్న వారిలో కాసం రంజిత్ రెడ్డి గారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పురం. గిరిధర్ గురు స్వామి, కనిగిరి రవి, తుమ్మల రాజు గురు స్వాములు, ఐలేష్ యాదవ్, నత్తి బాలరాజ్,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా,శ్రీనివాస్ గౌడ్,గుజ్జుల స్వామి.

## శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో ఎస్పీ రూపేష్ ప్రత్యేక పూజలు



జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మండలంలోని ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయా నికి శనివారం కుటుంబ సమేతంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడి లోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో జల లింగానికి ప్రత్యేక పూజలు చేసి గుండం పూజా నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ రూలర్ సిఐ హనుమంతు, ఎస్ఐ టి.నరేష్, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ లు, రమేష్, వీరన్న తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్క నిరుపేదలు లేబర్ ఇన్సూరెన్స్ సద్వినిగం చేసుకోవాలి

**- అన్ని సేవలు ఖేడ్ లేబర్ ఆఫీస్ లోనే ఉంటాయి**

**- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గిరి రాజ్**



**నారాయణఖేడ్:**

లేబర్ కార్డు ఉన్నవారు అన్ని సేవలు నారాయణఖేడ్ ప్రాంత లేబర్ ఆఫీస్ లోనే సేవలు పొందవచ్చని సంగారెడ్డికి పోయే అవసరం ఇకనుండి ఉండదని అని నారాయణఖేడ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గిరిరాజు అన్నారు. శనివారం పట్టణంలోని లేబర్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ గతంలో లేబర్ కార్డు కావాలన్నా సంగారెడ్డికి వెళ్లి దాదాపు రూ.1000 ఖర్చు చేసుకొని లేబర్ కార్డు పొందేవారని ఇక నుండి ఆ సమస్య ఉండదని, అన్ని సదుపాయాలతో మన ప్రాంత ఆఫీస్ లోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్మికుల కోసం ఇక్కడే కొత్త కంప్యూటర్, ఒక ఆపరేటర్ పెట్టుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. లేబర్ కార్డు ఉన్నవారు ఎవరైనా ఆకస్మిక మరణం చెబితే వారికి క్లైమ్ చేయబడుతుందని, యాక్సిడెంట్లు, ప్రసూతి, మ్యారేజ్ గిఫ్టు, రేషన్ కార్డు ఉన్నవారు కొత్త కారుడు విషయం కొరకు అప్లై చేసుకో చేసుకోవడం కొరకు అన్ని సదుపాయాలు లభిస్తాయని అన్నారు. ఎవరికి ఒక్క రూపాయి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డును వారు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడో

**- గుంతల మయంగా మారిన కప్పాడ్ టూ రాయికోడ్ రోడ్డు**

**- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు**



**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుండి కప్పాడ్ వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహన దారులు ప్రాణాలను అరచేతిలో పెట్టు కొని ప్రయాణించాల్సి వస్తుంది. వర్షా కాలం లో రోడ్డును త్రవ్వి కంకర వేసి కొన్ని రోజులలో దాంబర్ వేసి పూర్తి చేస్తారను కుంటే, కంకర వేసి వదిలేశారు. ఇప్పుడు రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై వేళ్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. ఏదైనా పెద్ద వాహనం ప్రక్కనుంచి వెళ్తే దుమ్ము. లేచి ద్విచక్ర వాహనదారు లైతే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్ద వాహనాల టైర్ల కింది నుండి ఏ రాయి వచ్చి ఎప్పుడు తగులు తుందొనని ద్విచక్ర బయపడున్నారు. ఇప్పటి కైనా నాయకులు, అధికారులు, స్పందించి రోడ్డును నిర్మించి ప్రయాణికుల ఇబ్బందు లను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# వాహనదారుడు హెల్మెట్ ధరిస్తేనే కలెక్టరేట్లోకి ప్రవేశం

**- జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి**

**- జనవరి 26వ తేదీన ప్రశంస పత్రాలు అందజేస్తాం**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమీకృతా కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తేనే లోపలికి అనుమతి ఇస్తామని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, వాహనాలకు అంటించే అవగాహన స్టిక్కర్ లను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.... .రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల పై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లైండ్ స్పాట్ల వద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని,కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేలా వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని డిఈఓ ను ఆదేశించారు. ఉత్తమంగా ప్రదర్శించిన విద్యార్థులకు జనవరి 26వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలతో రోడ్డు భద్రత ప్రమాదాలు జరగకుండా అవగాహన పెంచేలా కలెక్టరేట్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించి, ఉత్తమ ముగ్గులకు 26వ తేదీన ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేసేలా ఏర్పాటు చేయాలని పి డి డి ఆర్ డి ఎ కు సూచించాలని ఆర్టీవోను కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయంలో వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు కానీ, కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చే సందర్శకులు కానీ విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని ఏ ఒక్క వాహనాన్ని లోపలికి అనుమతించొద్దని సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ద్విచక్ర వాహనాలు హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్ లోకి అనుమతులు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయ గేటు వద్ద హెల్మెట్లను అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుంటే అక్కడే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డి ఈ ఓ ఏ రమేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ, వివిధ శాఖల అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించాలి పోలీసువిధులు సవాళ్లతో కూడుకున్నవి





**-వ్యక్తిగత జీవితాన్ని ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేయాలి**

**-ఎస్పీ జానకి ధరావత్**

**-సైకాలజిస్ట్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులకు సెమినార్**

**జడ్చర్ల : డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

పోలీస్ డ్యూటీ ఎన్నో సవాళ్లు, ఒత్తిడితో కూడుకున్నదని వాటిని అధిగమించినప్పుడే తమ విధులు సమర్థవంతంగా నిర్వహిస్తామని ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సిబ్బందికి విధి నిర్వహణలో, వ్యక్తిగత జీవితంలో ఒత్తిడిని అధిగమించడం కోసం జడ్చర్లలోనీ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ చే ప్రత్యేకంగా సెమినార్ ను ఎస్పీ జానకి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు సవాళ్లతో కూడినవని, ప్రజా రక్షణ కోసం సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఒత్తిడిని అదుపులో పెట్టడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడుతుందనీ, పనితీరు కూడా మెరుగుపడుతుందన్నారు. పోలీసు కుటుంబాలకు కూడా మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, వ్యక్తిగత జీవితం మరియు ఉద్యోగం మధ్య సమతుల్యత సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ మార్గదర్శకంతో పోలీసు సిబ్బందికి ఒత్తిడి నిర్వహణ పై పలు అంశాలు వివరిస్తూ, ఆయా ధ్యాన పద్ధతులు, పనిలో సమతుల్యత నిర్వహణ గురించి వివరించారు. ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే పద్ధతులు, అలాగే దైనందిన జీవితంలో ధ్యానం, యోగా, మరియు మెదడుకు విశ్రాంతి కల్పించే ఉపాయాలను వివరించారు. ప్రాక్టికల్ సెషన్ ద్వారా కొన్ని మెడిటేషన్ టెక్నిక్స్, శ్వాస నియంత్రణ పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, పోలీసులు తమ ఒత్తిడి అనుభవాలను పంచుకున్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ గారు వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చి, వారికి సరైన మార్గనిర్దేశం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన మానసిక ప్రాబల్యాన్ని పొందారు. ఒత్తిడి వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల పరిష్కారానికి సరళమైన, ఫలవంతమైన మార్గాలను తెలుసుకున్నారు. పోలీసు శిక్షణ కేంద్రం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం వల్ల వారు తమ విధులపట్ల మరింత ఆత్మవిశ్వాసం కలిగి, ఒత్తిడి నిర్వహణ పట్ల అవగాహన పెంచుకున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సిబ్బంది అందరూ ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమనులో అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వర్టికల్ డి.ఎస్.పి సుధర్శన్, డిటిసి ఇన్స్పెక్టర్ రవి, ఆర్ ఐ కృష్ణయ్య, నాగేశ్, రవి, రమేశ్, ఐటి కోర్ టీం రాఘవేందర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పడిపోయిన విద్యుత్ స్తంభం నిరుపయోగంగా ట్రాన్స్ ఫార్మర్

- నిలిచిన విద్యుత్ సరఫరా వాడి పోతున్న పంటలు
- రెండు నెలలుగా అన్నదాతల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభం పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి గత రెండు నెలలు గా ట్రాన్స్ ఫార్మర్ నిరుపయోగంగా మారింది. ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యవసాయ విద్యుత్ బోర్ల మోటార్లు పనిచేయడం లేదు. ట్రాన్స్ఫారం కింద బోర్ల ద్వారా సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ అధికారులను గత రెండు నెలలుగా మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సంబంధిత రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి తమ మొరను అధికారులకు చెప్పుదామని సబ్ స్టేషన్ కు వస్తే విద్యుత్ ఏఈ, లైన్మెన్ ఎవరూ కూడా అందుబాటు లేకపోవడంతో రైతులు ఆవేదన కనపరిచారు. గత రెండు నెలలుగా కార్యాలయం



చుట్టూ తిరుగుతున్న అధికారులు స్పందించడం లేదని వారు వాపోయారు. సంబంధిత సిబ్బంది డిమాండ్ మేరకు పదివేల రూపాయలు ఇవ్వడానికి తాము అంగీకరించిన పనులు మాత్రం చేయడం లేదన్నారు. తమ పొలాల్లో పంటలు ఎండు ముఖం పట్టిన అధికారులు కనిక రించడం లేదని విద్యుత్ అధికారుల పని తీరు వల్ల తాము నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికారు లు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తమను ఆదుకోవాలని రైతులు రహీం, గఫార్, నిజాముద్దీన్ కోరారు.

# సర్వీస్ ఓరియంటేషన్ కు ప్రతిరూపం రెవిన్యూ శాఖ

- నూతనంగా కొలువుల సాధించిన జూనియర్ అసిస్టెంట్లకు మండలాల్లో రెవిన్యూ కార్యాలయాలకు కేటాయింపు
- గ్రూప్ ఫోర్త్ ద్వారా జిల్లాలో 44 ఎంపిక
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి ) 04 జనవరి 2025

ఉద్యోగం పెద్దదా చిన్నదా అనేది కాదు బాధ్యతగా క్రమశిక్షణగా విధి నిర్వహణ కర్తవ్యం గా భావించాలని అదనపు కలెక్టర్ కలెక్టర్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు సూచించారు.శనివారం సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్ -04 ద్వారా జిల్లాలో 44 మంది యువత జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా ఎంపిక కావడం విధి నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విషయమని తొందరలో వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు అన్ని మండలాల రెవిన్యూ కార్యాలయాలకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా కేటాయించడం జరుగుతుందని వివరించారు.రెవెన్యూ శాఖలో ఉద్యోగం సంపాదించడం, జిల్లాలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అత్యంత చేరువలో మీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. రెండే రెండు శాఖల ఒకటి రెవిన్యూ, రెండో వరుసలో పోలీస్ శాఖ అత్యంత కీలకంగా ఉండబోతాయని ఇందులో ప్రజలకు అవసరాల నిమిత్తం రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా ఉంటే , న్యాయపరమైన సమస్యలు భద్రతా చర్యలు పోలీస్ శాఖ




సమకూర్చుందని వివరించారు జూనియర్ అసిస్టెంట్లుగా కొలువులు సాధించి భవిష్యత్తులో మీకున్న విద్యా అర్హతలతో పదోన్నతులు సాధించి మీరు చేస్తున్న శాఖకు, వృత్తికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికారాబాద్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పోత్ ధార్ రెవిన్యూ చట్టాలు, ఆర్టిఐ యాక్ట్, సర్వీస్ మేటర్స్, బాధ్యతగా కొలువుల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లాలో గ్రూప్ ఫోర్త్ పరీక్షల ద్వారా ఎంపికైన 44 మంది జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యునస్, తాసిల్దార్, శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంకు ద్వారా సకాలంలో రుణాల మంజూరు..

- హైదరాబాద్ జోన్ అధిపతి ధారాసింగ్ నాయక్...

మెదక్ (ప్రజాజ్యోతి )



దేశంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు, చిరు మధ్యతరగతి వారికి ఆలస్యం లేకుండా సకాలంలో రుణాలను మంజూరు చేస్తున్నామని ఆ బ్యాంకు హైదరాబాద్ జోన్ ఆధిపతి ధారా సింగ్ నాయక్ వెల్లడించారు..బ్యాంకు ద్వారా అందించే రుణాలతో వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని బ్యాంకు ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సెంట్రల్ బ్యాంక్ హెడ్ ధారాసింగ్ నాయక్ అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలో శనివారం నూతన బ్యాంకు భవనాన్ని ఆయన ప్రారంభించారు. రామాయంపేటలో 1971లో సెంట్రల్ బ్యాంక్ ప్రారంభించామని,నేటికి 43 సంవత్సరాలు పూర్తయిందని, 90 కోట్ల టర్నోవర్ తో బ్యాంకు ముందుకు సాగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఖాతాదారులను సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ కృష్ణమోహన్, బ్యాంకు మేనేజర్ డి.బీముడు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, ఖాతాదారులు ఎన్ని శెట్టి సంతోష్, పబ్బ చంద్రం బ్యాంకు సిబ్బంది జన్ను ప్రసాద్, భరద్వాన్ పాన్ లాల్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి సెంట్రల్ బ్యాంకు మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావు ను కలిసిన టీఎన్జీవోలు



మెదక్ ( ప్రజాజ్యోతి )

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మెదక్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు దొంత నరేందర్ కార్యదర్శి మినికి రాజ్ కుమార్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ జేల్లా సుధాకర్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు యండి ఫజాలుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డిలు మర్యాదపూర్వకముగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంగ్టి ఎమ్మార్వో



కంగ్టి, జనవరి 4( ప్రజాజ్యోతి )

సంగారెడ్డి జిల్లా టిజిటిఏ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కంగ్టి తాహసిల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కంగ్టి మండల వ్యాప్తంగా ఎదురవుతున్న సమస్యలు రెవెన్యూ పనిలో ఇబ్బందులు ఉద్యోగులతో సంబంధం ఉన్న వివిధ అంశాలను కలెక్టర్ ను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ వల్లూరి క్రాంతి సానుకూలంగా స్పందించి మండలంలోని వివిధ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిజిటిఏ ప్రెసిడెంట్ హసీనా బేగం, వివిధ మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## 7న వాహనాల బహిరంగ వేలం

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ఎక్సైజ్ క్రైమ్ కేసులో స్వాధీనం చేసుకున్న వాహనాలను జనవరి 7వ తేదీన బహిరంగ వేలం వేస్తున్నట్టు ఆ శాఖ అధికారి సీఐ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు.స్వాధీన పరుచుకున్న వాహనాలు(రెండు బజాజ్ పల్సర్-51,326,మరొక వాహనం 51,231)బజాజ్ డిస్కవర్ 7,523,హీరో గ్లామర్ 30,526ఎ- ఆసక్తిగల కొనుగోలుదారులు 7వ తేదీన ఉదయం 11 గంటలకు నర్సాపూర్ ఆబ్కారీ స్టేషన్ ఆవరణ వద్ద తనిఖీ చేసుకొగలరు.వాహనాన్ని వేలంలో దక్కించుకున్న వ్యక్తి అదే రోజు పూర్తి మొత్తాన్ని చలాన్ రూపంలో ప్రభుత్వానికి బ్యాంకులో చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు.

## చదువులో రాణిస్తేనే ఉత్తమ అవకాశాలు



**అల్లాదుర్గం జనవరి 04 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. చదువులో రాణిస్తేనే ఉత్తమ అవకాశాలు వస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి క్విజ్ పోటీల్లో అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొందిన సందర్భంగా అభినందన సభలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి పరిచయం కావాలంటే చదువు ఒకటే ఆధారమని ప్రతి విద్యార్థి చదువులో రాణిస్తే ఉన్నత జీవితానికి మారవచ్చని తెలిపారు. కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం అని ఇదే స్ఫూర్తితో రాబోయే వార్షిక ఇంటర్మీడియట్ పరీక్షల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వీరుని ప్రేరణగా తీసుకొని ఉన్నత శిఖరాలు చేరు కోవాలంటే శ్రద్ధగా చదువుకోవాలని, చదువుల్లో రాణిస్తేనే ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నర్సింహారెడ్డి అధ్యాపకులు రవికుమార్ ,రవీందర్, గీతా, నరసింహులు, శ్రీకాంత్ ,ప్రవీణ్ జ్ఞానేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంతో పొలాలలోకి దూసుకెళ్లిన కారు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04 :**

అతివేగంగా వెచ్చిన కారు పంట పొలాలలోకి దూసుకెళ్లిన ఘటన మండలంలోని పాంబండ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి ఉసిరికపల్లి చౌరస్తా మీదుగా పోతులబోగూడ చౌరస్తా వరకు డబుల్ రోడ్డుపనులు జరుగుతుండగా వెల్దుర్తి మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ లక్ష్మీ దంపతులు కారులో వెల్దుర్తి నుండి ఉసిరికపల్లి వైపు కారులో వస్తుండగా పాంబండ సబ్ స్టేషన్ దాటి రాగానే ప్రమాదవశాత్తు కారు వ్యవసాయ పొలాలలోకి దూసుకెళ్లి బురుదలో పడిపోయింది.ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు వెంటనే కారును బురుదలో నుండి బయటకు తీసి కారులో ఉన్న శ్రీకాంత్ గౌడ్ దంపతులను బయటకు తీశారు.స్వల్ప గాయలతో బయటపడ్డ బాధితులను వెల్దుర్తిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# గోమారం పీఏసీఎస్ బ్యాంక్ కొనసాగించాల్సిందే

**- గోమారం రైతుల డిమాండ్.**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04:**

ఎన్నో ఏండ్ల క్రితం రైతుల శ్రేయస్సు కోసం ప్రారంభించబడ్డ గోమారం పీఏసీఎస్ బ్యాంకును ప్రభుత్వం తిరిగి కొనసాగించాలని గోమారం రైతులు, బ్యాంక్ ఖాతాదారులు శనివారం డిమాండ్ చేశారు.రైతుల పక్షాన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ 1963 సంవత్సరంలో వంద మంది ఖాతాదారులతో విశాల పరపతి సంఘం పేరుతో గోమారంలో రైతులు బ్యాంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగినదని, ఇందులో గోమారం, నవాబ్ పేట, సికింద్లాపూర్, పెద్దగొట్టిముక్కుల, చెన్నాపూర్, చెంది, బిజిలిపూర్, గంగాయిపల్లి, పరికిబండ, ప్రస్తుత గుమ్మడిదల మండలం కానుకుంట, కొత్తపల్లి రెవిన్యూ గ్రామాలకు చెందిన రైతులు సభ్యత్వం తీసుకుని ఖాతా దారులుగా చేరి సేవలు వినియోగించు కోవడం జరిగినదని అన్నారు. 1987లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో విశాల పరపతి సంఘం కాస్త అధికారికంగా గోమారం కో ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని ఆయన గుర్తు చేశారు.చంద్రబాబు హయాంలో పీఏసీఎస్ బ్యాంకుకు 2004లో స్వంత భవనం నిర్మించగా అప్పటి జిల్లా మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ప్రారంభించడం కూడ జరిగినదని వివరించారు. 2006 సహకార సంఘం ఎన్నికలలో ప్రభుత్వం గోమారం బ్యాంకును శివ్వంపేట సోసైటీ బ్యాంకులో కలపడం జరిగినదని,గోమారం పరిసర గ్రామాలలో పూర్తిగా వ్యవసాయం పైనే రైతులు ఆధారపడి జీవిస్తుం టారని, రైతులకు మరింత మేలు చేయడానికి ప్రభుత్వం తిరిగి గోమారం సహకార సంఘం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి విషయం తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04:**

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ దంపతులు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హరిద్రార్చన, అభిషేకం, రుద్రయామల, బగలా అష్టోత్తర శతనామర్చనల తో శివ కుమార్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిచి మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారి మహమంత్ర హోవనము నిర్వహించడం జరిగినది. ప్రత్యేక పూజలలో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, పత్రాల శ్రీనివాస్ గౌడ్, సూర్యం కుమార్ గౌడ్ దంపతులు, మానస, శివకృష్ణ, మాధురి, అభినవ్, శ్రీరామ్, నిర్వాన్, ఐరా, ప్రణయ్, రాజశ్రీ, పద్మిని, రాఘవేందర్, అతిషయ్, అభ్యుదయ్, శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ,వివేక్ శర్మ, కమలేష్ పండిత్, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు టిఎస్ 2025 కాలమాని ఆవిష్కరణ

**- పాల్గొన్న విద్యాధికారి, ప్రజాప్రతినిధులు**




పిఆర్టియు టిఎస్ 2025 కాలమానినీ రేగోడు మండల వనరుల కేంద్రం వద్ద శనివారం నాడు మండల విద్యాధికారి గుర్నాథ్, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, మాజీ కోషన్స్ సభ్యులు చోటు బాయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర రావు, కాంగ్రెస్ యువ నాయకులు పోలీస్ కృష్ణ, చక్రధర్, చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రేగోడు మండలం పిఆర్టిటిఎస్ అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతూ పిఆర్టియు సంఘంలో సభ్యత్వం ఒక వరమని, ఉపాధ్యాయుల సమస్యలను వెన్నంటి ఉండి ఎప్పటికప్పుడు సంఘం పరిష్కరిస్తుందని, మామూలు జీతం తీసుకునే ఉపాధ్యాయుల నుండి ఇంత అత్యున్నత స్థాయికి ఒక ఉద్యోగిని తీసుకెళ్లడంలో పిఆర్టియు సేవలు మరువలేని అన్నారు. రేగోడు మండలం ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్, షఫీ, పిఆర్టియు టిఎస్ రేగోడు మండల ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బసవరాజ్, జిల్లా బాధ్యులు వెంకట్ నాడార్, రేగోడు మండల పిఆర్టియు ఉపాధ్యక్షురాలు సుశీల, పిఆర్టియు టిఎస్ మండల బాధ్యతలు పరిపూర్ణం, మహేష్ కుమార్, రమేష్, స్రవంతి, పూజా, చెంద్రకల, సంగీత, ప్రజా ప్రతినిధులు , మండల బాధ్యులు, నాయకులు కొండపురం మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, శంకరప్ప , మల్లికార్జున్, దశరథ్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**

ఇంటర్మీడియట్ 1996-98 బ్యాచ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరిగి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పరిగి మండలం సాలిప్పల బాట తండా ప్రాథమిక పాఠశాల 48 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పరిగి మండల విద్యాధికారి వి.గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ. మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. సేవా గుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలన్నారు. ప్రతి మనిషి వెంట వచ్చేది కేవలం మంచి చెడు మాత్రమేనని అది గమనించి ఇతరులకు సాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా 1996-98 ఇంటర్మీడియట్ మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఇంటర్మీడియట్ మిత్రబృందం కన్వీనర్ ఈ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మా మిత్రబృందం ఆధ్వర్యంలో సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంతకుముందు కొన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు మిత్ర




బృందం అన్నివిధాలుగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంత్ రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్, ఉపాధ్యాయులు ఖదీర్, పరిగి మండల పీఆర్టియు అధ్యక్షులు డి. బుగ్గయ్య, ఉపాధ్యాయులు నర్సిములు గౌడ్, జాంప్ల, ఇంటర్మీడియట్ మిత్రబృందం సభ్యులు మీర్ యూసుఫ్ అలీ, గౌస్ పాషా, కృష్ణ, సాయిలయ్య, సతీష్, మోహన్, శ్రీశైలం పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పనిచేస్తున్న...

- ఏఎన్ఎం లకు 11 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి
- వేతనాలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్.

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**

గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలకు 11 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఏఎన్ఎంలు గత సంవత్సరం నుండి దాదాపు 11 నెలల వేతనాలు రావడం లేదని కుటుంబ పోషణ భారంగా మారిందని నెలకు 22,750 రావలసిన జీతం సంవత్సరం గడుస్తున్నా రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కమిషనర్ కార్యాలయం తో పాటు సచివాలయంలో నీ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో కూడా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.



ఏఎన్ఎంల వేతనాలు త్వరలోనే విడుదల చేయాలని లేనియెడల రాష్ట్రమంతటా విద్యాసంస్థలు బంద్ చేసి నిరసనలు చేపడతామని ఏ ఎన్ యం లకు వేతనాలు చెల్లిస్తేనే వారు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తారని వారి చేతుల్లోనే ఎంతోమంది విద్యార్థుల ఆరోగ్యం ఉంటుందని వారికే న్యాయం జరగకపోతె హాస్టల్లో విద్యార్థుల పరిస్థితులు ఐసీయూ కంటే దారుణంగా ఉంటాయని వాళ్లు చెరువా తీసుకోబట్టే విద్యార్థులు ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని వాళ్ళకి ఇబ్బంది పెడితే విద్యాసంస్థలు సైతం బంద్ చేసి గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరవధికా సమ్మె చేయడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం హనుమకొండ, వికారాబాద్ మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, జనగాం, వరంగల్, సిద్దిపేట జిల్లాల నాయకులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# 100 బెడ్ల ఆసుపత్రి గా పరిగి సర్కారు దవఖాన

- ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 26 కోట్లు మంజూరు
- పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యం
- ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**



పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 30 బెడ్ల నుండి 100 బెడ్లకు మంజూరు చేస్తూ 26 కోట్ల రూపాయలకు టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అలాగే హాస్పిటల్ సూపర్నెంట్ తో కలిసి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 100 బేడ్ల ఆస్పత్రిగా పెంచడానికి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను కోరగా వారు నేడు హాస్పిటల్ నిర్మాణానికి 26 కోట్ల రూపాయలతో నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలో అత్యాధునిక సాంకేతికతో పరిగి నియోజకవర్గ పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా హాస్పిటల్ నిర్మాణం అలాగే మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఎమర్జెన్సీ తదితర సేవలు అందించడానికి అన్నవిధాలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా పరిగి షాద్నగర్ పరిగి వికారాబాద్ వయా నస్కల్ రోడ్లకు నాలుగు లైన్ల రోడ్లు గడిసింగాపూర్ రంగారెడ్డి పల్లి డబల్ రోడ్లుగా మార్చడానికి 340 కోట్లు మంజూరు అయినట్టు తెలిపారు. పరిగి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ కి వెళ్లి మోసపోయాను వృద్ధురాలు ఆవేదన

- వృద్ధురాలు వేలిముద్రలను తీసుకొని భూవివాదాలకు వాడుతున్న జి.డి.ఎస్ తులశమ్మ



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 04 :**

పింఛన్ పేరుతో వృద్ధురాలును జి.డి.ఎస్ తులశమ్మ మోసం చేసిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.పింఛన్ ఇస్తామని తులశమ్మ,జైపాల్ రెడ్డి జోగు లక్ష్మమ్మ వయసు (69) సంవత్సరాల నిరక్షరాసురాలైన ఆమెను వేలిముద్రలను బాండ్ పేపర్ల పై,వైట్ పేపర్ల పై తీసుకొని భూమి వివాదాల కోసం ఉపయోగించడానికి తనకు సంబంధించిన వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుని అట్టి వేలిముద్రలను ఉపయోగించడానికి ప్రయత్నం చేశారు.ఇట్టి విషయం లక్ష్మమ్మ నివాసనికి వెళ్లి కుటుంబ సభ్యులతో చెప్పడంతో జోగు వెంకటమ్మ తులశమ్మ ,జైపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లి అడగగా సమాధానం చెప్పకపోవడంతో పాటు వెంకటమ్మను, లక్ష్మమ్మను కులం పేరుతో దూషిస్తూ దుర్భషలడరు. అంతే కాకుండా వృద్దులకు, వికలాంగులకు పింఛన్ డబ్బులు సమయానికి ఇవ్వకపోగా డబ్బుల కోసం వచ్చిన వృద్ధులతో అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. తన సొంత ఇంటి లోనే పింఛన్ డబ్బులు ఇస్తుందన్నారు.ఒకే నెలలో రెండు మూడు నెలల పింఛన్ డబ్బులు ఇచ్చి అందులో నుండి సగం తీసు కుంటుందని వాపోతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలని బాధితులు కోరుతున్నారు.

# మహిళా మృతికి కారణమైన సాధన హాస్పిటల్ ను సీజ్ చేయాలి

- యజమాన్యం, డాక్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- డియంహెచ్ఓ కు వినతిపత్రం సమర్పించిన ఏఐకేయంఎస్ నాయకులు



**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణ కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ పేరుతో కొనసాగుతున్న సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మహిళకు సరైన వైద్యం అందక డాక్టర్ల నిర్లక్ష్యంతో శుక్రవారం మరణించింది. ఈ సంఘటన పట్ల సమగ్రమైన విచారణ జరిపించి మహిళ మృతికి కారణమైన హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐకేయంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై మహేందర్, బి మల్లేష్ అన్నారు. జిల్లాలో సమగ్రమైన విచారణ జరిపించి సరైన అనుమతులు, సౌకర్యాలు లేకుండా మల్టీ స్పెషాలిటీ పేరుతో సేవలు అందిస్తున్న హాస్పిటల్స్ తోపాటు డాక్టర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేయంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాములు, నాయకులు నర్సింలు, వెంకటయ్య పాల్గొన్నారు.

# కత్తి కార్తీక సేవలు అభినందనీయం

-ఘనంగా కత్తి కార్తీక జన్మదిన వేడుకల

- శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు





దుబ్బాక,ప్రజా జ్యోతి

దుబ్బాక నియోజకవర్గంలోని పేద ప్రజలకు తన స్వంత ఖర్చులతో కత్తి కార్తీక గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్,ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, ఐ జెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ యాడవరం భాస్కర్ గౌడ్,మానవ హక్కుల సంఘం మెంబర్ అహోబిలం వెంకటేశ్వర్లు,

అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా కత్తి కార్తీక గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా గర్భిణీ స్త్రీలకు మహాలక్ష్మి కానుక, తొలిసురు ఆడ బిడ్డకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లుతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో ఆమె విశేష జనాదరణ పొందుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సచిన్, కర్ణాకర్ శ్రీనివాస్, నవీన్ రాజు, నక్క బాలరాజ్, కుర్ర సుధాకర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి మూర్తి నరేష్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండమీది మల్లయ్య దుబ్బాక పరశురాములు , గుర్రాల శేఖర్ ,తదితరులు ఉన్నారు.

## ఏవో రెహమాన్ కి వినతి పత్రం అందజేశారు

సిద్దిపేట ప్రజాజ్యోతి :



ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏవో రెహమాన్ కి వినతి పత్రం అందజేశారు. ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూను విడుదల చేసి దాదాపు రెండు నెలలకు దగ్గరకు కావొస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్క హాస్టల్లో కూడా అమలు చేయడం లేదు అని జిల్లావ్యాప్తంగా అన్ని హాస్టల్లలో పాత మెనూ అమలు చేస్తున్నారు కోస్మటిక్ చార్జీలు పెంచినప్పటికీ గాని హాస్టల్లో అదే పాత మెనూ అమలు చేస్తున్నారు కావున విద్యార్థుల కడుపులు కొడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులను నాణ్యమైన భోజనం ని దూరం చేస్తున్నారు అనిజిల్లా అధికారులు వెంటనే స్పందించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు లేని పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో కలిసి అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని ఉన్నత అధికారులు హాస్టళ్ల వైపు చూడకుండా స్వలాభం కోసం చూస్తున్నారని అన్నారు వెంటనే అధికారులు స్పందించి నూతన మెనూ అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోనేరు ప్రవీణ్ , సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో మరో 5 సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

-రైతు ప్రభుత్వములో సహకార సంఘాల సేవల విస్తరణ

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి:



వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మరో 5 నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రైతు ప్రభుత్వంలో వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలను అందించేందుకు మరో ఐదు నూతన సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపామని చెప్పారు. శనివారం రోజు హైదరాబాదు నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్ మండలం కాశీంపూర్, యాలాల్ మండలం పగిడ్యాల తాండూరు మండలం కరణ్ కోట్,పెద్దేముల్ మండలం మంబాపూర్, కోట్ పల్లి మండల కేంద్రంను ప్రత్యేక వ్యవసాయ సహకార సంఘాలుగా ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వములో రైతులకు మరింత అందుబాటులోకి సహకార సంఘాల సేవలను తీసుకువచ్చేందుకే మరో 5 సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వివిధ సొసైటీల చైర్మన్లు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డీసీఓ నాగలింగచారి,తాండూరు నియోజకవర్గంలోని వివిధ సొసైటీ చైర్మన్లు , ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకే ఎలక్ట్రానిక్ బైకులు వాడుకలోకి

-ఎలక్ట్రికల్ వాహనాల కాలం రానుంది

-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

తాండూర్ జనవరి 4 ప్రజా జ్యోతి :




ప్రస్తుతం రోజురోజుకు పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎలక్ట్రానిక్ వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు పట్టణంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు షేకాపురం ఆంజనేయులు ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వాహనాల షోరూంను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కూడ రాబోయే తరాలలో అత్యధికంగా ప్రజల వినియోగించే వాహనాలలోఎలక్ట్రికల్ వాహనాలే ఉపయోగంలోకి వస్తాయని చెప్పారు. మనదేశంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించే లక్ష్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ దిశా నిర్దేశం చేశారని గుర్తు చేశారు. మన వంతు కూడా దేశ అభివృద్ధిలో భాగస్వాములమై వాయు కాలుష్యం లేని భారతదేశాన్ని చూడాలనే లక్ష్యంతో ముందుకెళ్దాం అన్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని పలువురు బిజెపి నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు మల్లేశం, బిఎస్ఎన్ఎల్ కమిటీ సభ్యులు గాజుల శాంతి కుమార్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# మోమిన్ పెట్ మున్సిపాలిటీలో ఎనికేపల్లిగ్రామాన్ని కలప వద్దు

- గ్రామస్తులు నిరసన వ్యక్తం వైనం

మోమిన్ పేట్ జనవరి4 (ప్రజా జ్యోతి )



మోమిన్ పెట్ మున్సిపాలిటీలో ఎన్కేపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో కల్పవద్దని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు శనివారం మోమిన్పేట్ మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామస్తులు గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోమిన్ పెట్ మున్సిపాలిటీ అయితే ఎన్కేపల్లి గ్రామాన్ని కల్పవద్దని గ్రామస్తులు ఆరోపించారుయే ఎన్కేపల్లిగ్రామాన్ని కలిపితే మా గ్రామానికి వచ్చే నిధులు రావని మా గ్రామం అభివృద్ధిలో వెనుకబడి పోతుందని గ్రామస్తులు ఆరోపించారు మా గ్రామ సమస్యలను పరిష్కరించడానికి ఎవరు పట్టించుకోలేదని ఇప్పుడు మున్సిపాలిటీలో కలిపితే బాధ్యత లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు జాతీయ ఉపాధి హామీ పనులకు ఆటంకం కలుగుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా గ్రామంలో ఉపాధి హామీ పనిచేసుకొని బ్రతుకుతున్న కూలి వాళ్లు ఎక్కువగా ఉన్నందున లబ్ధిదారులకు ఇబ్బంది పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు మునిసిపాలిటీలో కలిపితే ఉపాధి హామీ పని ప్రభుత్వం పని ఎవరనే నమ్మకముతో వారు ఆవేదన వ్యక్తం చేశారు మా గ్రామంలో ఎక్కువ పంటలు పండే భూములు లేవని మేము కూలి పని చేసుకొని బ్రతుకుతున్నామని మా జీవనం ఇబ్బంది చేయకూడదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు మున్సిపాలిటీలో కలిపే ప్రయత్నంలో ఉండటం మాకు ఇష్టం లేదని వారు అన్నారు మా గ్రామానికి అసైన్మెంట్ భూమి ఎక్కువగా ఉన్నందున మేము ఆ భూమి చేసుకొని బ్రతుకుతున్నాము అని అన్నారు

# ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగులో జాగ్రత్తలు పాటించాలి

తొగుట జనవరి 04 (ప్రజా జ్యోతి):

మండలం పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ రైతు బుర్ర తిరుపతి గౌడ్ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సందర్శించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డిపేట క్లస్టర్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమవుతుంది. మొదటి 3 సంవత్సరాలు చెట్లు ఆరోగ్యవంతంగా పెరిగేందుకు పోషక యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే 4వ సంవత్సరం నుండి మంచి దిగుబడి వస్తుంది. అంతర పంటలు సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకుల విస్తరించి ఉన్న ప్రదేశాన్ని వదిలేసి మిగతా ప్రదేశాల్లో అంతర పంట వేసుకోవాలి, అంతర పంట సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకులను నరికేయడం మరియు కట్టడం చేయరాదు, ఆకులను ఏపుగా పెరిగే విధంగా చూడాలి. చెట్టు పై ఎప్పుడు 30 నుంచి 35



ఆకులు ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ నాటిన 14 నుంచి 18 నెలల నెలలకు పువ్వు గుత్తులు వస్తాయి వాటిని అబ్లేషన్ పరికరం సహాయంతో మొక్క 32 నెలల వయస్సు వచ్చేవరకు తీసేయాలి ,ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడి పొందుతారు అని తెలిపారు.

# పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**– దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

అక్బర్ పేట భూంపల్లి,ప్రజా జ్యోతి

అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పేద విద్యార్థుల కంప్యూటర్ శిక్షణ కొరకు సిఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చే ట్రైనర్ ను 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసి పోతారెడ్డి పేట హైస్కూల్లో ఉన్న విద్యార్థులకు విద్యతోపాటు కంప్యూటర్ శిక్షణ అందించడం జరుగుతుంది తెలిపారు. పేద విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఉద్దేశంతో వారి ఉజ్వల భవిష్యత్తుకు మంచి బాటలు వేయడానికి కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, బ్యాగరి నవీన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, అబ్బుల ఉమారాణి బాల




గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పేదూరి దయాకర్ రెడ్డి, పుద్దోజి ప్రభాకర్ చారి, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె అనిల్, దుబ్బాక, రాయపోల్, చేగుంట మండల అధ్యక్షులు కొంగరి రవి, తప్పేట సుధాకర్, వడ్ల నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, బండారి ఆశ గౌడ్, మైపాల్ యాదవ్, బాల్తె వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత ప్రధాన ఉపాధ్యాయులు రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**– ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాల డిమాండ్**

రాయపోల్ జనవరి 4 ప్రజా జ్యోతి

దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చెసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ,దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం లకిడకపూల్ లోని శాంతి చక్ర ఆడిటోరియం లో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ)రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిహెచ్ఎం రాములు సార్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి చైతన్య డిమాండ్ చేశారు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాలు అన్ని ముక్తకంఠంగా ఈ దాడిని యావత్ తెలంగాణ ఉపాధ్యాయ సమాజం పై జరిగిన దాడిగా అభి వర్ణించారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వం స్పందించి దుండగులను శిక్షించాలని లేనిపక్షంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యా యుల ఒతా ఆందోళనలకు దిగుతారని తెలియజేశారు వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన నిబంధనలు ఈ అయ్యప్ప మాలల విషయంలో కొన్ని నియమ నిబంధనలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. దళిత బహుజన ఫ్రంట్(




డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుడైన ప్రధానోపాధ్యాయులు రాములు పై పధకం ప్రకారం విహెచ్పి, భజరంగదళ్ దుండగుల దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. మతోన్మాదుల దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యద ర్శు లు పెంట అంజయ్య, దానయ్య,బిటిఎ ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగ రాజు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు వెంకట్రాం రెడ్డి, మురళి కృష్ణ, మొహిద్దీన్,టిఎస్ టి యు అబ్దుల్లా, ఎస్.ఎల్ టిఎ నాయకులు గౌరీశంకర్, రాజకుమార్, యుటిఎ నాయకులు షాకీల్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, పిఆర్ టియు నాయకులు మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి పాఠశాల విద్యార్థి సాంఘిక శాస్త్రం లో టాలెంట్ కనబరిచిన వడ్డేపల్లి విద్యార్థి కల్పన



రాయపోల్, జనవరి 4 ప్రజా జ్యోతి

సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్టులో వడ్డేపల్లి విద్యార్థి కల్పన మూడవ స్థానంలో నిలిచిందని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేటలో నిర్వహించిన సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు జె మోహన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ

**– రాయపోల్ మండల ఎంఈఓ సత్యనారాయణరెడ్డి**




రాయపోల్ జనవరి 4 ప్రజా జ్యోతి

మండల వనరుల కేంద్రం రాయపోల్ లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయపోల్ మండల అధ్యక్షులు జి. భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎస్. నరసింహ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్టీటీయూ ఏర్పడిందని ప్రతి ఉపాధ్యాయుడు ఎస్టీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయు లందరికీ ఎమ్మెల్సీ ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, కర్ణాకర్, తిరుపతి, అర్జున్, శ్రీకాంత్, మల్లికార్జున్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ డిఫెన్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన



రాయపోల్ జనవరి 4 ప్రజా జ్యోతి

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదగా గజ్వేల్ పట్టణానికి చెందిన ఆజాద్ డిఫెన్స్ అకాడమీ యొక్క క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది ఆర్మీలో జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ కానుగంటి శ్రీనివాస్, చైర్మన్ నీల చంద్రం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, అనాజీపూర్ పార్టీ సీనియర్ నాయకులు రాయపోల్ హరికృష్ణ గౌడ్, కర్రోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభం

**చేర్యాల ప్రజాజ్యోతి :**



ధూళిమిట్ట మండలం లింగాపురం గ్రామంలో భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోహైమాక్స్ లైట్లు ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ. ఈ కార్యక్రమంలో లింగాపురం మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మీరెడ్డి, గద్దల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు గునుకుల రామిరెడ్డి, దూలం నరసింహులు, తాడెం బాబు, సంధిటి శ్రీనివాస్ రెడ్డి, రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ఆవిష్కరణ



**చేర్యాల ప్రజాజ్యోతి:**

జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శివగారి అంజయ్య, రాజేష్ గౌడ్,ఏర్పుల మహేష్, భిక్షపతి ,గర్నేపల్లి చంద్రం ,సాగర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ గా దుర్గాప్రసాద్ నియామకం

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



సిద్దిపేట జిల్లా గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ గా దుర్గాప్రసాద్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరు అంశాలు జీవన భృతి, ఆహార భద్రత, ఆరోగ్య భద్రత, వ్యసాయ భద్రత, విద్య భద్రత ఉద్యోగ భద్రత, ఆరు అంశాలు ప్రజలకు అవగాహనా కల్పిస్తాం అన్నారు

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

**– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్**



**చేర్యాల : (ప్రజా జ్యోతి)**

వేచరేణి గ్రామానికి చెందిన లబ్ధిదారులు కావ్య కు మంజూర్కైన 18000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి కుటుంబ సభ్యునికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు స్వాములపల్లి కనకచారీ, గొల్లపల్లి ఆంజనేయులు, పోతుగంటి కొంరెల్లి, దొడ్డ బిక్షపతి, పోతుగంటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకిచ్చిన హామీలను నెరవెర్చాలి

**– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**రాయపోల్ జనవరి 4 ప్రజా జ్యోతి**

కేబినెట్ సమావేశంలో కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు అమలుచేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని శనివారం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం ఋణం,ఇతర ప్రయోజనాలు చెకురే విధంగా అర్హత కార్డులను జారి చేయాలని డిమాండ్ చేశారు.సాగుదారులకు రైతు భరోసా ఇస్తామని చెబుతూనే అసలైన సాగుదారులను గుర్తించకపోవడం కౌలు రైతులను దగచేయడమవుతుందన్నారు. స్వయంగా ముఖ్య మంత్రి గారే 2033 సెప్టెంబర్ 13 న కౌలు రైతులకు రాసిన బహిరంగ లేఖలో దాదాపు 40 శాతం కౌలు రైతులే భూమిని సాగుచేస్తున్నారని విరికోసం 2011 కౌలు రైతులకు కార్డులు ఇచ్చేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారికి న్యాయం చేస్తామని చెప్పిన హామిని నిలబెట్టుకొవాలన్నారు.రైతు ఆత్మహత్య కుటుంబాలలో 75 శాతం మంది కౌలు రైతులే కాబట్టి వారికి న్యాయం చేకూర్చే విధంగా నిర్ణయం తిసు కొవాలన్నారు. వ్యవసాయ కూలీ భరోసా కొసం ఆర్థిక సంవత్సరానికి 1200 ఇచ్చేపథకానికి ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పనిపూర్తి చేసిన వారికే ఇస్తామనే విషయం మిడియా ప్రకటన ద్వారా తెలుస్తు న్నందున ఇట్లా చేస్తే చాల కూలీ కుటుంబాలు నష్టపోయే



అవకాశ మున్నది గనుక జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి, ఎకరం లోపు పెదలకు ఇవ్వాలని, అదే విధంగా రైతు భరోసా 10 ఎకరాల లోపు వారికి వర్థింపచేసి ప్రజాధనం దుర్విని యోగం కాకుండా ఉండే విధంగా కేబినెట్ లో నిర్ణయాలు తిసుకొవాలని కొరుతున్నమన్నారు.

## నెంటూర్ లో హరిహర లిఖితయజ్ఞం నిర్వహించిన రామకోటి రామరాజు

**– హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**

**– చేసుకున్న సేవే శాశ్వతం: భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**రాయపోల్ జనవరి 4 ప్రజా జ్యోతి**

లోక కళ్యాణర్థం శృంగేరి పీఠం వారు చేపట్టిన హరిహర లిఖిత మహాయజ్ఞం గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ కొట్లాది లిఖిత సంఖ్యకు శ్రీకారం చుట్టి గ్రామ, గ్రామాన తిరిగి వందలాది భక్తులచే రామ, శివ నామాలను లిఖింపజేపిస్తున్నారు. ఈ తరుణంలో శనివారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో హరిహర లిఖిత మహాయజ్ఞం నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. దేవాలయంలో భక్తులచే 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామ, శివ నామాలను లిఖింప జెయించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నామాలను అక్కడే లిఖించి రామకోటి రామరాజు గారికి అందజేశారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రతిరోజు భగవన్నామ స్మరణ చేయాలన్నారు.



చివరికి తోడుండేది మనం చేసుకున్న పుణ్యమే అన్నారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ భక్త బృందం ముందుకు రావడం సంతోషం అన్నారు. భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేయడం మా అదృష్టం అన్నారు. మరిన్ని అధ్యాత్మిక కార్యక్రమాలు మాచే నిర్వహించాలని రామకోటి రామరాజును కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు యాయవరం శ్రీధర్ శర్మ, హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా నీటిమళ్లింపు నిర్ణయం సహించేది లేదు.

**– పాలమూరు బిడ్డను అంటూనే ఎండగడతావా..**

**– సిఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి లేఖ.**

పాలమూరు ప్రాంత బిడ్డగా చెప్పుకుని ఓట్లు వేయించుకున్న సీఎం రేవంత్ రెడ్డి పాలమూరును ఎండగట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఏదుల రిజర్వాయర్ నుండి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నీటిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు మంత్రి జూపల్లి కృష్ణారావు తోపాటు ప్రజాప్రతినిధులు నీటిని మళ్లించవద్దని గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖను రాశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా వైయస్సార్ ఉన్న సమయంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకుంటే ప్రజాప్రతినిధుల నుండి వ్యతిరేకత ఎదురైందన్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలకు నష్టం చేకూరేలా 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించకుండా గండి కొట్టేందుకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై పోరాటాలకు సిద్ధమవుతామని, వెంటనే నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.



# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..!!

**- మహిళా సంఘాలకు 30 కోట్లు మంజూరు..!**

**- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**నందిగామ, జనవరి 04(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి, చెగూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షత సమావేశాని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ, మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం శ్రీ పద్మావతి పరిణయ మహోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 04( ప్రజా జ్యోతి )**

సమస్త మానవ కోటి సుఖశాంతులతో జీవించాలని లోక కళ్యాణార్థం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి పరిణయ కన్వెన్షన్ హాల్లో శనివారం శ్రీ పద్మావతి పరిణయ 9వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. మొల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో సాగర్ కాంప్లెక్స్ శ్రీ రేణుక రేణుక రాజరాజేశ్వరి పీఠం సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏనుగుపై శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహాలను కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.వందలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని తరించారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి,



శర్మ, జితేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీగా వచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**(ప్రజాజ్యోతి జనవరి03/తలకొండపల్లి)**

మృతురాలు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తన వంతు సహకారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ బంటు రాములమ్మ శుక్రవారం రాత్రి మరణించారు.సంగాయిపల్లి గ్రామ యువ నాయకుడు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి తక్షణ సహాయంగా శనివారం మృతురాలి భర్త బంటు బాలకిష్టయ్యకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్స్ ఉదయ్ శంకర్, అనురాధ తిరుపతి, పబ్బ శేఖర్, పబ్బ రమేష్, బంటు జగదీష్ బంటు గాలయ్య,గండి గళ్ళ కిట్టు తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి




**సిద్దిపేట (ప్రజాజ్యోతి ):**

సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సిద్దిపేట ప్రైవేట్ బడ్జెట్ పాఠశాల అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీ భావం తెలిపి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, విద్యావ్యవస్థకు వారధి సమగ్ర శిక్షా ఉద్యోగులు అన్నారు.

# జిల్లా ఎస్పీ ని కలిసిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు



**నాగర్ కర్నూల్, జనవరి 04 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శనివారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరి నొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మహమ్మద్ మాస్టర్ మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల : డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ మాస్టర్ అకాల మరణం టిఆర్ఎస్ పార్టీకి వ్యక్తిగతంగా తనకు తీరని లోటుని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు సీ లక్ష్మారెడ్డి అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ మాస్టర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు ఆయన వెంట జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ సీనియర్ నాయకులు చాంద్ ఖాన్, ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు 90 లక్షలు మంజూరు

నాగర్ కర్నూలు, జనవరి 04 ప్రజా జ్యోతి

మార్కండేయ రిజర్వాయర్ ఎత్తిపోతలలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు శనివారం 90 లక్షలు రూపాయలు ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మంజూరు చేయించారు.షాయిని పల్లి లో 35 మంది రైతులకు గాను 60 లక్షల 55 వెల684,గంగారంలో 25 మంది రైతులకు గాను 28 లక్షల 72 వెలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఇరు గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు మొత్తం 90 లక్షల మంజూరు కావడంతో సంతోషం, హర్షం వ్యక్తం చేస్తూ డబ్బులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి,మాజీ సర్పంచ్ ఆవంతికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత




నర్సాపూర్(ప్రజాజ్యోతి)

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలువురు పోగొట్టుకున్న 25 ఫోన్(చరవాణి)లను సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి బాధితులకు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి,నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి శనివారం నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే అప్లికేషన్లు దరఖాస్తు చేసుకోవాలి. తద్వారా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోన్ రికవరీ చేసేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. నర్సాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో ఫోన్ల రికవరీకి ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసామన్నారు.స్థానిక ఎస్సై లింగం, కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.!

కల్హే ర్ 4. డిసెంబర్ ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని డాక్టర్ బి అంబేద్కర్ భవన్ సచివాలయంలో ఏ. రేవంత్ రెడ్డిని. మరియు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి .శ్రీధర్ బాబుల తో ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి శుక్రవారం కలిశారు. ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని చాలా వరకు రోడ్లు తాగునీరు. పరిశుభ్రత విద్య. యువకులకు ఉపాధి. ఉపాధి కూలీలపై ఎక్కువ పని కాలం కావాలని. సరియైన రహదారు లేకపోవడం వంటి అంశాలపై.సీ.ఎం.ని విన్నవించారు . సంగారెడ్డి జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను నారాయణఖేడ్ లోఏర్పాటు చేయాలని సీఎం ను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్టోల సంజీవరెడ్డి కోరినట్లు తెలిపారు.

## అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216వ జన్మదిన వేడుకలు.

- దివ్యాంగుల ప్రజావాణి కి 14 దరఖాస్తులు
- ఈనెల 8న దివ్యాంగుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .

సంగారెడ్డి ,జనవరి 04, జ్యోతి న్యూస్ ప్రతినిధి:-



జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖఆధ్వర్యంలో అంధుల అక్షర ప్రదాత లూయీ బ్రెయిలీ 216 వ జన్మదిన వేడుకలు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై కలెక్టరేట్లోని లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలలంకరణ గావించి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని అన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయని తెలిపారు . బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయడం, విద్యను స్వేచ్ఛతో పొందడంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడింది, ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు . సివిల్ సర్వీసులల్లో ర్యాంకులు సాధించి కలెక్టర్లు అవుతున్నారని గుర్తు చేశారు . అంధులు సామాన్యులకు కూడా తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అంధులు అందరూ తమ వైకల్యాన్ని మరచి, మనోధర్యంతో పట్టుదల వదలకుండా కృషిచేసి విజయం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. జిల్లాలో అందులో కోసం ప్రత్యేకంగా సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం, అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి ,సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది. లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందని , లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భముగా అంధులకు జ్ఞాపకం అందజేశారు. అనంతరం బ్లైండ్ స్టిక్స్ ను పంపిణీ చేశారు. బ్రెయిలీ లిపి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి ప్రతి నెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శనివారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో పెన్షన్ల కొరకు, ఉపకరణముల కొరకు దరఖాస్తుల అందాయని తెలిపారు .ఈ ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికై ఇక నుండి ప్రతి నెల మొదటి శనివారం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు ప్రైవేట్ రంగంలో జాబులు కొరకు జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియంలో యందు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని నిరుద్యోలైన దివ్యాంగులు తగిన విద్యార్థులు గల ధృపత్రాలతో హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జడ్పి సీఈవో జానకి రెడ్డి , జిల్లా సంక్షేమ అధికాణి, శ్రీమతి కె లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా అంధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎస్. ప్రవీణ్ కుమార్ ,ఏ లక్ష్మణ్ , కే మహేష్ ,జ్ఞానేశ్వర్ , విట్టల్, జుబేదా, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు బీంరావు గుండె పోటుతో హఠాన్మరణం

- బౌతిక కాయానికి నివాళులర్పించిన జర్నలిస్టులు
- మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయాం
- టీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి )



సీనియర్ జర్నలిస్టు ఎన్ సీ బీంరావు యాదవ్(60) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కేంద్రంగా ఆయన వివిధ పత్రికల్లో దాదాపు మూడు దశాబ్దాల పాటు విలేకరిగా పనిచేశారు. ప్రధానంగా ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికల్లో చాలాకాలం పనిచేసిన బీంరావు స్థానిక ప్రజా సమస్యలపై వార్తలు,కథనాలు రాసి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. మంచి వ్యక్తిత్వం, పట్టుదల, అందరితో కలివిడిగా ఉండే బీంరావు హఠాన్మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. శుక్రవారం సాయంత్రం వరకు చురుగ్గా ఉన్న బీంరావు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో మౌలాలిలోని ఆయన ఇంట్లో హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. బీంరావు బౌతిక కాయానికి సాయంత్రం మౌలాలిలో అంత్యక్రియలు జరిగాయి. బీంరావుకు పలువురు జర్నలిస్టుల సంతాపం జర్నలిస్టు బీమ్ రావు మరణవార్త తెలియగానే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మౌలాలిలోని ఆయన ఇంటికి వెళ్లి బీంరావు బౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన బీంరావుతో తనకున్న సాన్నిత్యాన్ని గుర్తు చేశారు. ఆంధ్రజ్యోతిలో తనతో పాటు పని చేశాడని, తనకు మంచి మిత్రుడని మామిడి సోమయ్య తెలిపారు. బీంరావు హఠాన్మరణం చెందడం చాలా బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొంటూ, బీంరావు మృతికి సంతాపం, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీంరావు బౌతిక కాయానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,ముషీరాబాద్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు సీహెచ్ వీరారెడ్డి, కనకరాజు,సాగర్,రాంరెడ్డి, నాగరాజు, తెలంగాణ జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు నివాళులర్పించారు. బీంరావు మృతికి దత్తాత్రేయ సంతాపం సీనియర్ జర్నలిస్టు ఎన్ సి భీం రావు యాదవ్ మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. భీం రావు మరణ వార్త తనకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, గత మూడు దశాబ్దాలుగా ఆయన పాత్రికేయ రంగంలో విశేష సేవలందించారని, ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక సమస్యలు తన వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు.భీం రావు మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.భీం రావు మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నానని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, అలాగే ఈ కష్టకాలంలో బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు దత్తాత్రేయ తెలియజేసారు.

# వందేళ్ళ ఎర్ర జెండా పాట ఆవిష్కరణ ప్రజా ఉద్యమాలకు పాటే ప్రాణం

- శ్యామల పాటలు సమాజ చైతన్య ఊట సేలిమేలు
- సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ జాతీయా పూర్వ కార్యదర్శి

శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):



ప్రజా ఉద్యమాల నిత్యం గొంతుక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సంపురాల సందర్భంగా గాయని శ్యామల స్వీయ రచన గానంతో రూపొందించిన వందేళ్ళ ఎర్రజెండా పాట ఆడియో వీడియోలను సిపిఐ జాతీయ పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ జాతీయ నాయకులు సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి తో కలిసి శనివారం సి ఆర్ ఫౌండేషన్ కళాక్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...మహబూబ్ నగర్ కు చెందిన సింగర్ శ్యామల స్వీయ రచనతో గానంతో వందల పాటలను గైకట్టి ఆమె పాటకు సామాజిక రాజకీయ అంశాలను జోడిస్తూ మార్క్సిజం నూరిపోస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుందని శ్యామల పాటలు ఊట సెలిమె లాంటివని అన్నారు.పాట ప్రజా ఉద్యమాలకు ఊపిరి నిస్తుందని బ్రిటిష్ ముష్కర పాలన నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు పాటే ఉద్యమాలకు ప్రాణం పోసిందని అన్నారు. పాట ఎల్లప్పుడూ జనం పక్షాన ప్రజా సమస్యలను ఎత్తిచూపుతో కొత్త వరవడిలో పరుగులు పెట్టించాలని అన్నారు.శ్యామల పార్టీ వందేళ్ళ ఆవిర్భావం వేడుకల జయప్రదం కోసం అనేకవేయ ప్రయాసల కోర్చి పాటను రూపొందించడం అభినందనీయమని అన్నారు. శ్యామలకు పాట రాయడం ఆమెనే పాడడం గొప్ప అంశమని అన్నారు.ఆమె చేతి ఆమె గొంతు ద్వారా మరిన్ని విప్లవ గేయాలు సాంస్కృతిక కార్యక్రమాలు వెలువడాలని అభిలాషించారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... శ్యామల పార్టీ పట్ల నిబద్ధత కలిగి ఎల్లప్పుడు తనదైన శైలిలో పార్టీ గేయాలు అమరవీరుల స్మృతి గీతాలు, సామాజిక చైతన్య పాటలు అందిస్తుందని అన్నారు. శ్యామల ఎంఫిల్ లో గోల్డ్ మెడలిస్టుగా రాణించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి జాతీయ నేత సురవరం విజయలక్ష్మి సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, కందాల రామకృష్ణ ,తెలంగాణ ఉద్యమకారుడు ఆర్ ఎన్.శంకర్ శేర్లింగంపల్లి సిపిఐ నేతలు రామకృష్ణ చందు యాదవ్ సుధాకర్ శివ నారాయణ కొండల్ గో కళాకారులు గోపి సుధాకర్ సురేష్ పద్మావతి రామచందర్ నాగేశ్వరి స్రవంతి లయ తదితరులు పాల్గొన్నారు.

# ఫరెవర్ మిసెస్ యూనివర్స్ తెలంగాణ టైటిల్ విజేత సంగీతా కపట

శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):

ప్రఖ్యాత ఫరెవర్ మిసెస్ యూనివర్స్ తెలంగాణ టైటిల్ను సంగీతా కపట గెలుచుకున్నారు.జైపూర్లోని జీ స్టూడియోస్లో జరిగిన వేడుకలో ఈ టైటిల్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా కల సాకారం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ టైటిల్ కోసం అనేక మంది పోటీపడ్డారు. ఆమె ప్రదర్శన ఆద్యంతం అటు ప్రేక్షకులను, ఇటు న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. గ్రాండ్ ఫినాలేకు ఒక రోజు ముందు నిర్వహించిన ఫరెవర్ ఫ్యాషన్ వీక్లో ఆమె పాల్గొన్నారు. తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన తను తన ఆత్మవిశ్వాసంతో ప్రేక్షకుల మనస్సు గెలుచుకున్నారు. అగ్రశ్రేణి ఫ్యాషన్ డిజైనర్ల అద్భుతమైన క్రియేషన్స్లో రన్వేపై నడిచి అందరి మన్ననలు పొందారు. ఫరెవర్ మిసెస్ యూనివర్స్ తెలంగాణ పోటీ, ఫరెవర్ ఫ్యాషన్ వీక్లకు షీ లోబో నృత్య దర్శకత్వం వహించారు. ఉత్తమ్ భగత్, వినుమిశ్రా సహకరించారు. ఆమె ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ లో డొమెస్టిక్ మార్కెటింగ్లో గ్రూప్ ప్రొడక్ట్ మేనేజర్గా పని చేస్తున్నారు. ఈ విజయం మహిళలు వృత్తి పరంగా, వ్యక్తిగతంగా తమ ప్రత్యేకతను వివిధ వేదికలపై ప్రకాశించేలా ప్రోత్సహిస్తుంది. ఇది ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆత్మవిశ్వాసం, వృత్తి నైపుణ్యం, అసాధారణ విజయాలకు దారి తీస్తుందని ఈ విజయం నిరూపిస్తుంది.




# జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి )



126 - జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు జరిగిన కార్యక్రమంలో దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ... శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బ్రహ్మానంద చారి, నర్సింహా ముదిరాజ్, విఠల్, మక్సూద్ అలీ, ప్రకాష్, మనోజ్, జయకృష్ణ, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, ప్రెసిడెంట్ ఉప్పల రమేష్ గుప్తా, వైస్ చైర్మన్ నేతి శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తీగుళ్లపల్లి లక్ష్మణరావు గుప్తా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు మహిళలు ఘన స్వాగతం..!

- అడుగడుగునా నీరాజనం పట్టిన మహిళలు



నందిగామ, జనవరి 04 (ప్రజాజ్యోతి):

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా, మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో మానసిక ఉల్లాసం దేహదారుఢ్యం సాధ్యం



మేడిపల్లి (ప్రజా జ్యోతి) :

క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శరీరదారుఢ్యం బల పడుతుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శనివారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బీఎంఆర్ఎస్ పాఠశాలలో కబడ్డీ ప్రీమియర్ లీగ్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలకు చిన్న నాటి నుండే చదువుతోపాటు క్రీడలలోనూ ఆసక్తి కలిగించేలా పాఠశాల వాతావరణం ఉండాలని సూచించారు. ఆటల వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందని అదే విధంగా దేహదారుఢ్యం బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త లక్ష్మీ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, బీఎంఆర్ఎస్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో హైస్ట్రీట్ స్టోర్ ప్రారంభించిన టెక్నోస్పోర్ట్

ముషీరాబాద్, జనవరి 04 (ప్రజా జ్యోతి) :ద




పెర్ఫార్మెన్స్ ఆధారిత, స్టైలిష్ యాక్టివ్ వేర్ లో అగ్రగామిగా ఉన్న టెక్నోస్పోర్ట్, హైదరాబాద్ లో తన తాజా ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను శనివారం ప్రారంభించినట్లు టెక్నోస్పోర్ట్ సహ వ్యవస్థాపకుడు, ఎండీ సునీల్ ఝున్ ఝున్వాలా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో ఇది ఏడో స్టోర్ అన్నారు. అత్యంత నాణ్యమైన యాక్సెసరీలతో చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంలో టెక్నోస్పోర్ట్ సంస్థకు ఉన్న నిబద్ధత చాటుతుందని అన్నారు. ఎక్స్ క్లూజివ్ స్టోర్స్ విభాగం బిజినెస్ హెడ్ రోహిత్ కులకర్ణి మాట్లాడుతూ ఈ వింటర్ కలెక్షన్ తన వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చే స్టైలిష్, ఫంక్షనల్, మన్నికైన యాక్టివ్ వేర్ ను అందించడంలో టెక్నోస్పోర్ట్ నిబద్ధతకు నిదర్శనం అన్నారు.


## ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదిన వేడుకలు నిర్వహించిన డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి )

తెలంగాణ ఉద్యమకారుడు, జనం మెచ్చిన నాయకుడు, జన హృదయ నేత ప్రియతమ నాయకుడు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదిన సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,లావణ్య మెడికల్ స్టోర్ ప్రోపరేటర్ ఏ. రమేష్, కలిసి డిజైర్ సొసైటీ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసి చిన్న పిల్లలు సమక్షంలో కట్ చేసి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ నాయకులు కుమార్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాజు అన్న అభిమానులు శేఖర్, వినయ్, వెంకటేష్, గణేష్, నరేష్, వసంత్, దేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి వినతిపత్రం



(ప్రజాజ్యోతి జనవరి03/తలకొండపల్లి)

గట్టుపల్ పల్లి గ్రామానికి బ్యాంకు ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లు రవికి వినతిపత్రం అందజేసిన గట్టుపల్ పల్లి గ్రామ నాయకులు తలకొండపల్లి మండల పరిధి గట్టుపల్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి గ్రామస్తులతో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి గట్టుపల్ పల్లి గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిగొండ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి యువజన కాంగ్రెస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు ఇందికంటి శివకుమార్ గౌడ్ బొడ్డే కిషన్ మధుసూదన్ రెడ్డి కోల సురేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సిఐ నరసింహారావుకు కొత్త ఏడాది శుభాకాంక్షలు

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్
- యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి
- చైతన్యానికై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

యాచారం, జనవరి 04 (ప్రజాజ్యోతి):



సిఐ నరసింహారావుకు 2025 కొత్త ఏడాది శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సిఐని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా నేడు యువత డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారని ఈ క్రమంలో గంజాయి బారిన పడకుండా కాపాడాలని కోరారు. డ్రగ్స్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గంజాయి బారిన పడుతున్న యువతలో మార్పు తీసుకొచ్చేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో అనేకమంది మరణాలకు లోనవుతున్నారని మద్యం మత్తులో వాహనాలను నడపకుండా తగిన చర్యలుతీసుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు విభాగం ప్రజల భద్రతా సంరక్షణ కోసం అన్ని విధాల అవసరమైన చర్యలను తీసుకుంటుందని ఇందుకు పోలీసులు సూచించే భద్రతా చర్యలను విధిగా అనుసరించాలని సిఐ కోరారు.

## మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన డిప్యూటీ మేయర్

- కార్పొరేటర్లు ఆకుపచ్చని ఆవరణం కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం
- మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

కత్బుల్లాపూర్ జనవరి 4(ప్రజా జ్యోతి )



తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వంలో, తెలంగాణ ఆశాకిరణం రామన్న అడుగుజాడల్లో నడుస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు,జనం మెచ్చిన నాయకుడు,పేదల బాంధవుడు మరియు తెలంగాణ ప్రజల హృదయ నేత, ప్రజా సేవకుడు తెలంగాణ పోరాట ఉద్యమకారుడు తెలంగాణ ముద్దుబిడ్డ మన అందరి అభిమాన నాయకుడు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, రవి కిరణ్, బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్,సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులతో కలిసి ప్రగతి నగర్ అంబిర్ చెరువు పరిధిలో 150 మొక్కలను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఆ భగవంతుని ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## మాత సావిత్రి భాయి జన్మదినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

- సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసినా త్యాగం మరువలేనిది....
- కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్...

కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి ) :



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్ అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా శనివారం బాలానగర్ లోని, శోభన బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మట్టే ప్రసన్న కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం, ప్రతి మహిళకు చదువుకోవాలని ఆసక్తిని కల్పించిన సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసినా త్యాగం మరువలేనిదని అన్నారు. మహిళలంటే చులకన భావం, గౌరవం లేని నాటి రోజుల్లోనే శూద్రులతో తోపాటు అగ్రవర్ణ వర్గాల మహిళలకు సైతం విద్యను అందించడానికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే నిజంగా దేశం గర్వించదగ్గ మహిళల్లో ఒకరన్నారు. ఆమె పుట్టిన రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కృతజ్ఞతలు మహిళా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ లో ధనుర్మాస ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్...

కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి ) :



కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి లక్ష తులసి అర్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పటోళ్ల నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాంబశివారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, ఉమా విజయ్, సోమయ్య పాల్గొన్నారు.

# ఇంటి నుండి బయటకు వెళ్లిన ఇద్దరు యువతులు అదృశ్యం

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 04( ప్రజా జ్యోతి )

వేర్వేరు ఘటనల్లో డ్యూటీ కి వెళ్తున్నామని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లిన ఇద్దరు యువతులు తిరిగి ఇంటికి చేరుకొని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు గ్రామానికి చెందిన ప్రియా(23) చంపాపేట్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఉద్యోగి, గత డిసెంబర్ నెల 31న రోజు మాదిరిగా డ్యూటీ కి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకోలేదు. ఈ క్రమంలో ప్రియా పెళ్లి కోసం ఇంట్లో దాచి ఉంచిన బంగారు ఆభరణాలు నగదు కనిపించలేదు. అన్ని చోట్ల వెతికిన ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి శ్రీ దీపక్ షా హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మరో సంఘటనలో మునగనూరు మల్లికార్జున నగర్ కు చెందిన గుంటి గాయత్రి (23) గచ్చిబౌలిలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుంది. రోజు మాదిరిగా శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు డ్యూటీ కి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లి శనివారం ఉదయం ఇంటికి





చేరుకోవలసి ఉండగా తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తండ్రి గుంటి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. రెండు కేసులను మిస్సింగ్ కేసులుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి







– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ,జనవరి 04 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి రెవెన్యూ శాఖ , పోలీస్ శాఖ ,రవాణా శాఖ , రోడ్లు మరియు భవనాలశాఖ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడారు . జిల్లాలోప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) వద్ద ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పించడం, పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవుతుందని తెలిపారు . ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ,కళాశాలల విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి పాఠశాలల యాజమాన్యాలతో చర్చించడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు . అనంతరం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలమేరకు జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లాలోప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, రంగోలీ, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రమాదాలనివారణచర్యలు చేపట్టాలని తెలిపారు . క్షతగాత్రులకు హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు.ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులచే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఆర్%ం% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చూడాలని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు . రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు తెలిపిన విధంగా ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం చేయాలనీ స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ ), అదనపు ఎస్పీ సంజీవరావు ,జిల్లా రవాణా శాఖాధికారిణి ఏం.అరుణ , ఈ ఈ ఆర్ – బి రవీందర్,ఈ ఈ పి ఆర్ జగదేశ్, సంబంధిత శాఖల అధికారులు,తదితర పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ ఆదేశాలతో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కీలకమైన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా పాదచారుల కు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన వ్యాపారాలను, ఆక్రమణ లను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు. శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, సందయ్య నగర్,రాజీవ్ గృహకల్ప ల ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణ లను అధికారులు తొలగించారు.ట్రాఫిక్కు, ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తే కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు.ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ,టీపీఎస్ రవీందర్,జె షాన్ లు తెలిపారు.

## ఫతేనగర్ ఆలయ కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...



కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, శనివారం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలే ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఇస్తాము

... మైనంపల్లి హనుమంతరావు...

కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :



కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత రావును కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. అనంతరం బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోదరులు ప్రభాకర్ కుటుంబం ఆహ్వానం మేరకు అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈ.వో . హనుమంతరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి కమ్యూనిస్టులే భవిష్యత్ సమాజంలో జ్ఞాన చర్చ జరగాలి

- జనం కోసం మరణాన్ని చిరునవ్వుతో స్వీకరించేది కమ్యూనిస్టులే
- మానవుల జీవితాల గురించి తపించేది సీపీఐ(ఎం)
- సంగారెడ్డి జనకవనంలో కవులు, రచయితలు




సంగారెడ్డి, జనవరి 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

' 'జనం కోసం మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించే కమ్యూనిస్టులే ఈ దేశానికి భవిష్యత్. కమ్యూనిస్టుల సాంస్కృతిక, తాత్విక చింతన వల్లనే నేటి చైతన్యం.భారత దేశంలో సనాతనమైనది కమ్యూనిజం మాత్రమే.మెరుగైన సమాజాన్ని వెతకడం కోసం ప్రశ్నను సంధించాల్సిన అవసరముంది. నెత్తుటిలో పుట్టిన ఎర్రజెండాను చేతబట్టి కత్తుల వారధికి ఎదురు తిరగరా" అంటూ కవులు, కళాకారులు, రచయితలు పిలుపు చ్చారు. సంగారెడ్డిలో ఈ నెల 25%-%28 తేదీల్లో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా కేవల్ కిషన్ భవన్‌లో ర్వహించిన "జనకవనం" కార్యక్రమంలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాకవి, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ఎమ్మెల్యే గోరటి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూకాలంలో తనను తీవ్రంగా వ్యతిరేకించిన కృష్ణయ్యర్, అంబేద్కర్ లాంటి వాళ్ల సైతం తన మంత్రివర్గంలో చ చేశారు, ప్రస్తుతం అలాంటి ప్రజాస్వామిక వాతావరణం లేదన్నారు. పుస్తకం రాసినా అమ్మినా ప్రశ్నించినా సహించ యంతృత్వ ధోరణి పెరిగిందన్నారు. మతాలన్నీ ఒక్కటేన, అన్ని మతాల్లోనూ బానిసత్వాన్ని ప్రశ్నించిన చారిత్రిక సత్యాలున్నాయన్నారు. ఈ దేశంలో సనాతనమైనది కమ్యూనిజం మాత్రమేనన్నారు. కమ్యూనిస్టుల సాంస్కృతిక, తాత్విక చింతన వల్లనే నేటి సమాజం ఇంత చైతన్యవంతంగా ఉండగలిగిందన్నారు. కమ్యూనిస్టులే ఈ దేశానికి భవిష్యత్ అ ఉద్ఘాటించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ మనుషుల జీవితాల గురించి తపించే పార్టీ సీపీఐ(ఎం) అ పేర్కొన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థలో అన్నీ సరుకుగా మారాయన్నారు. పాలకులు పెట్టుబడికి దాసులేనన్నారు. సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో మహిళ మరణించినా పోలీసులు, హీరో ఎవ్వరూ పట్టించుకోలేదు ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా రంగంలో అభిమానమనే పోబియా ప్రభావం వల్లనే ఆ దుర్ఘటన చోటు చేసుకుందన్నారు. వామపక్ష భావజాలం బలపడేందుకు కవులు, కళాకారులు, రచయితలు తమ ఆలోచనలను జోడిరచాల కోరారు. కవి, హైదరాబాద్ బుక్‌ఫేర్ అ ధ్యక్షులు యాకుబ్ మాట్లాడుతూ మెరుగైన సమాజాన్ని వెతకడం కోసం ప్రశ్నను సందించాల్సిన ఆవశ్యకత ఏర్పడిరదన్నారు ప్రజల కోసం కరంగా పోరాడుతున్న సీపీఐ(ఎం)తో భుజం కలిపి ఐక్యతారాగం వినిపించాల్సిన అవసరముందన్నారు. ఆ ఐక్యత వెనకాల ప్రగతిశీల శక్తులు నడవాల్సి ఉందన్నారు. తెలంగాణ సాహితి కార్యదర్శి ఆనందచారి మాట్లాడుతూ దుష్ట వ్యవస్థను ఎదిరించడం కోసం కవులు, కళాకారులు, రచయితలు మాట్లాడడం, ప్రశ్నించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ చవాన్, సలీమా, మోహన్‌కృష్ణ, పీవీరావు, విష్ణు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఒడిస్సా నృత్య ప్రదర్శనాలు



శేరిలింగంపల్లి,జనవరి 04 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఒడిస్సి నృత్య సుధా కార్యక్రమం అలరించింది.హైదరాబాద్ లో ఉన్న ఒడిస్సి నృత్య కళాకారులూ అందరు కలిసి ఒడిస్సి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. మంగళ చర్నం, వక్రతుండ, అభినయ,స్థాయి,మేఘ పల్లవి, శబరి పల్లవి,బసంత్ పల్లవి, దుర్గ స్తుతి,జగన్నాథ్ అష్టకం మొదలైన అంశాలను తృప్తి సుధా సాహూ,దర్శి, ఇనాయ, చార్వి, అక్షిత, వర్ష పాండా, సుకన్య మొదలైనవారు ప్రదర్శన్చి మెప్పించారు.

## బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య
- అందే బాబయ్యకు స్వాగతం పలికిన బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్





చేవెళ్ల జనవరి 04(ప్రజా జ్యోతి):

గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందే బాబయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం లో మండల అధ్యక్షుని ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మండల అధ్యక్షుని ఎన్నికకు అందే బాబయ్య ఇన్చార్జిగా ఉన్నారు.అందే బాబయ్యను బిజెపి నాయకులతో కలిసి బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. వారికి పండ్ల బుట్టను అందజేశారు. ఈ సందర్భంగా అందే బాబాయ్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బిజెపి పార్టీ మోడీ నాయకత్వాని కోరుకుంటున్నారని గ్రామాలలో బిజెపికి క్యాడర్ బలంగా ఉందని అన్నారు. చేవెళ్ల మండల అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి పార్టీ కార్యకర్తల నాయకుల అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా సేకరించి ఐ కమాండ్ కు పంపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్, మిట్ట వెంకట రంగారెడ్డి, బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ -కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయి బాబా,రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 04 (ప్రజాజ్యోతి):



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారిం చుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజ ేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల హుడా ట్రేడ్ సెంటర్ పరిధిలో గల విభావరి అపార్ట్ మెంట్స్ నందు ఎంఐజి కాలనీలో గల మహిళా మండలి కార్యాలయము నందు మరియు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల భారతి మహిళా మండలి నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 35 మరియు 20, మరియొక 21 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతి జ్యోతి, శ్రీమతి రాధారాణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బి ఎన్.రెడ్డి,రాజేష్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, తెలుగు శాంతకుమార్, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ గౌరవ సభ్యుడు శ్రీ జె హుస్సేన్ నాయక్ సందర్శించారు



హైదరాబాద్ జనవరి 04 (ప్రజాజ్యోతి):

గౌరవనీయులు, జాతీయ ఎస్టీ కమిషన్, శ్రీ జె హుస్సేన్ నాయక్, ఈరోజు SBI బీబీ నగర్ శాఖను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ NW-1 శ్రీ రవి కుమార్ వర్మ మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. శ్రీ నాయక్ శాఖ సిబ్బందితో సంభాషించారు. NW-1 జనరల్ మేనేజర్ శ్రీ రవి కుమార్ వర్మ, కస్టమర్ సేవ పట్ల బ్యాంకులు నిబద్ధతతో ఉంటాయని హామీ ఇచ్చారు మరియు కాంటాక్ట్ సెంటర్, వాట్సాప్ బ్యాంకింగ్, సైబర్ ఫ్రాడ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం మొదలైన ఈ విషయంలో బ్యాంక్ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. శ్రీ వర్మ గౌరవనీయ సభ్యునికి కూడా వివరించారు. ఇటీవలి కాలంలో మోసగాళ్లు చేసిన డిజిటల్ అరెస్ట్ నుండి అమాయక కస్టమర్లను ఉద్యోగులు రక్షించిన విధానం గురించి. ఆ తర్వాత, 69 స్వయం సహాయక బృందాల నుండి వివిధ సభ్యులకు 10 కోట్ల రుణం పంపిణీ చేయబడిన కస్టమర్ ఔట్రీచ్ కార్యక్రమానికి శ్రీ నాయక్ మరియు శ్రీ వర్మ హాజరయ్యారు. శ్రీ రవి కుమార్ వర్మ తన స్వాగత ప్రసంగంలో PMS%e"~ó, %PM విశ్వకర్మ, PMEGP, PMMY, STAND UP INDIA వంటి గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి మరియు స్వయం సహాయక బృందం సభ్యులకు ఫైనాన్సింగ్ వంటి వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ కె గంగాధర్ రావు మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలకు ఆర్థికసాయం అందించడంలో ఎస్‌బిఐ చొరవ, సకాలంలో చెల్లింపులో కమ్యూనిటీ కోఆర్డినేటర్ల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, బీబీ నగర్ సమీపంలో ఘోరమైన బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులు మృతి చెందిన చిన్నారికి 20 లక్షల (రూ. ఇరవై లక్షలు) వ్యక్తిగత ప్రమాద బీమా క్లెయిమ్ సెటిల్‌మెంట్ చెక్కును అందజేశారు. బిడ్డ తల్లికి రూ. 20,00.000/- SBI కస్టమర్ల కోసం వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద రూ. 1,000/- వార్షిక ప్రీమియంతో. శ్రీ. ఈ కార్యక్రమానికి హాజరైన స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ పిఎఐ పథకం కింద బీమా చేయించుకోవాలని, వివిధ సామాజిక భద్రతా పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని నాయక్ విజ్ఞప్తి చేశారు.

# సర్దార్ నగర్ పంచాయతీ సెక్రెటరీని వెంటనే సస్పెండ్ చేయాలి

**– సీఐటీయు జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్**



షాబాద్ జనవరి 04(ప్రజాజ్యోతి )

షాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తూ గ్రామ ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా గ్రామానికి సేవ చేస్తున్నారని అలాంటి వారి వేతనాలు అక్రమంగా కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న సర్దార్ నగర్ పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి నీ డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గం లో నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరించిన దాఖలాలు ఇప్పటికీ లేవని కానీ సర్దార్ నగర్ లో మాత్రం కార్మికులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు నరసింహ, పాపయ్య, శోభ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు

# షాబాద్ లో అయ్యప్ప స్వాములకు అన్నదానం షాబాద్ డాక్టర్ ముస్తఫా



షాబాద్ జనవరి 04 (ప్రజా జ్యోతి)

షాబాద్ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు షాబాద్ డాక్టర్ ముస్తఫా ఈరోజు తో 6 వా సారి అన్నదానం చేసారని గురుస్వామి ధర్పల్లి రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నదానం ద్వారా భక్తులు అనుభవించే భక్తి మరియు ఆధ్యాత్మిక ఆనందం మరింత పెరిగిపోతుంది. అదే సమయంలో, ఈ కార్యక్రమాలు పేదరికంలో ఉన్న వారికి కూడా ఆదరణ మరియు సహాయం అందించటంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందేందుకు అల్లుకున్న భక్తులు అన్నదానంలో భాగస్వామ్యం కావడం, అందరి మనసులో దయ, పునర్జన్మలోని ఆశలతో ఆనందం కలిగిస్తుందని చెప్పారు. అనంతరం అయ్యప్ప స్వాములు డాక్టర్ ముస్తఫా ను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు.

# ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పించాలి

**– ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**– ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం**



యాచారం, జనవరి 04 (ప్రజాజ్యోతి):

ఉపాధి హామీ పనుల్లో ఉపాధి హామీ సిబ్బంది కూలీలందరిని భాగస్వాములను చేయాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. రానున్న ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డు కలిగిన ఉపాధి హామీ కూలీల అందరిని పనులకు సంసిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల్లో పనుల కోసం కూలీలంతా దరఖాస్తు చేసుకునేలా పనుల ప్రాధాన్యత పట్ల కూలీలకు అవగాహన పెంపొందించాలని సూచించారు. పూడికతీత, ఇంకుడు గుంతలు ఇతర పలు పనుల్లో సిబ్బంది లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉపాధి పనులు కోరిన ప్రతిఒక్కరికీ పనులు కల్పించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు ఇచ్చి పూర్తి వినతిపత్రం అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి.



కల్హే ర్. 4. డిసెంబర్ ప్రజా జ్యోతి..

రహదారుల అభివృద్ధికి నిధులు ఇచ్చి పూర్తి సహాయ సహకారాలు అందించగలరని వినతిపత్రం అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర. ఆర్. అండ్ బీ. శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి . పుష్పగుచ్చాన్ని ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంగా అభివృద్ధి బీటి రోడ్ల కొరకు చాలా అవసరాలు ఉన్నాయి అని. నారాయణఖేడ్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. పలు గ్రామాలకు ని. సరైన అనుకూలత త్వరలో అభివృద్ధి పనుల కొరకు సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే గారి వెంట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మొక్కలు ఉన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.!



కల్హే ర్ 4. డిసెంబర్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని డాక్టర్ బి అంబేద్కర్ భవన్ సచివాలయంలో ఏ. రేవంత్ రెడ్డిని. మరియు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి .శ్రీధర్ బాబుల తో ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి శుక్రవారం కలిశారు. ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని చాలా వరకు రోడ్లు తాగునీరు. పరిశుభ్రత విద్య. యువకులకు ఉపాధి. ఉపాధి కూలీలపై ఎక్కువ పని కాలం కావాలని. సరియైన రహదారు లేకపోవడం వంటి అంశాలపై.సీ.ఎం.ని విన్నవించారు . సంగారెడ్డి జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను నారాయణఖేడ్ లోఏర్పాటు చేయాలని సీఎం ను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి కోరినట్లు తెలిపారు.

## గవర్నర్ ను కలిసిన గిరిజన సంక్షేమ సంఘం నాయకులు

గిరిజన సమస్యలపై గవర్నర్ కు మెమొరాండం అందజేత



యాచారం, జనవరి 04 (ప్రజాజ్యోతి):

గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మను శనివారం ఆ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యలపై వినతి అందజేశారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయుట గురించి ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించాలని, సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు, దేశంలో 12 కోట్ల జనాభా కలిగి ఉన్న బంజారా భాష గోరుబోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని కోరడంతో పాటు ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరామని తెలిపారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారని విషయాలన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు హామీ ఇచ్చారని ఆ నాయకులు పేర్కొన్నారు. గవర్నర్ కు గిరిజన సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్షణ్ బావుజీ మహా రాజ్, తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడం ది హ్యాకెట్ గ్రూప్ సాఫ్ట్వేర్ కంపెని లక్ష్యం

- మన్మరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు The Hackett Group Kondapur Hyderabad వారు స్పోర్ట్స్ డ్రెస్సెస్,నోట్ బుక్స్ అందింజేత

హైదరాబాద్ జనవరి 04 (ప్రజాజ్యోతి):

ది హ్యాకెట్ గ్రూప్ సంస్థ కొండాపూర్ హైదరాబాద్ ధ్వారా మన్మరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ ఉనిఫామ్, బుక్స్ అందజేయడం జరిగింది ఎంప్లాయ్ మన్మరి గ్రామవాసి పుల్లన్నగారి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 50 వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్ నోట్ బుక్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ సాయి ప్రదీప్, రాజేందర్ రెడ్డి యశస్విని, సంతోష్,లక్ష్మీ,సౌమ్య మాట్లాడుతు షాబాద్ మండల్ మన్మరి గ్రామంలోని హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తే బంగారు భవిషత్ విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వగలమణి ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు ,గతంలో స్కూల్ పెయింటింగ్ బెంచీలు, సమకూర్చడంలో తన తోటి ఉద్యోగుల సహకారంతో పని పూర్తి చేయడం జరిగింది అదేవిధంగా మౌలిక వసతులు లేనటువంటి హై స్కూల్ ప్రైమరీ స్కూల్లకు తన సొంత ఖర్చులతో మౌలిక వసతులు కల్పించి. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆశిస్తు 50వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్, నోట్ బుక్ పెన్సిల్స్ డొనేషన్ చేసిన హ్యాకేట్ గ్రూప్ సాఫ్ట్వేర్ కంపనీ, ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ బసప్ప మాట్లాడుతూ ప్రయివేటు స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివాలని ఉద్యేశంతో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల యోగక్షేమాలు ప్రతిక్షణం కనుక్కుంటూ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్పందించి తీర్చేటటువంటి గొప్ప వ్యక్తి రాజేందర్ రెడ్డి అని అన్నారు. గతంలో స్కూల్ పెయింటింగ్ బెంచీలు మౌలిక వసతులు తదితర పనులను తన ఫ్రెండ్స్ సహకారంతో పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తాను ఉద్యోగం చేసే కంపెనీ సహకారంతో 50,000వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్ నోట్బుక్స్ అందించడం గొప్ప విషయం అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తామని మంచి మనసుతో వాటిని తీర్చాలని అన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి పని చేయడానికి నేనెప్పుడూ వెనకాడబోనని మంచి పని చేస్తున్నప్పుడు నా ఫ్రెండ్స్ మా కంపెనీ సహకారం సహకారం నాకు వంద శాతం ఉంటుందని అన్నారు. నేనొక మంచి పని గురించి వారితో ఆలోచన చేసినప్పుడు వెంటనే పాజిటివ్ గా స్పందించి నా ఆలోచనకు బలం చేకూరుస్తారని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే నా ఫ్రెండ్స్ కంపెనీ స్టాఫ్ సహకారంతో ఆ సమస్యలను వెంటనే తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకెట్ గ్రూప్ కంపెనీ స్టాప్ రాజేందర్ రెడ్డి, సాయి ప్రదీప్,సంతోష్, లక్ష్మీ,యశస్విని, సౌమ్య, స్కూల్ స్టాఫ్ హెచ్ఎం బసప్ప, చంద్రయ్య, అంబర్ సింగ్, పరమేష్, ఆంజనేయులు, లలిత కుమారి, అనురాధ రెడ్డి, జర్నలిస్ట్ మురళి,వెంకటమ్మ, విద్యార్థిని విద్యార్థులు వెంకటయ్య ఆండాలమ్మ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఆర్డిఓ జన్మదినం..

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.నర్సాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్,నా యొక్క తాసిల్దార్ మహేష్,మండల డిఏఓ,ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆర్డిఓ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రమాదాలకు నిలయంగా.. జాతీయ రహదారి

- తాళ్ల జనార్దన్ గౌడ్ బిఎస్పి నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు

నర్సాపూర్(ప్రజాజ్యోతి)




మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి ప్రమాదాలకు నిలయంగా మారుతుందని బహుజన సమాజ్వాది పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రతిరోజు ప్రమాదాలు పెరుగు తున్నాయి. ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు పలుమార్లు అనేక విధాలుగా హెచ్చరించిన వాహన దారులు నిబంధనలు పాటించక పోవడంతో నిత్యం ప్రమాదాల్లో ప్రాణనష్టం జరుగుతు ంది .రోడ్డు ప్రమాదాల్లో వయసుతో సంబంధం లేకుండా జీవితాలు అర్థాంతరంగా ముగుస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నర్సాపూర్ నుండి గుమ్మడిదల వరకు అటవీ ప్రాంతంలోని మూలమలుపుల కారణంగా పదుల సంఖ్యలో ప్రమాదాలు సంభవించడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతి చెందిన వారి కుటుంబాలు చిన్నభిన్న మవుతున్నాయి. జాతీయ రహదారి నిర్వాహక అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్వాది పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు






**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్**

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**

**గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**మెదక్ (ప్రజాజ్యోతి ), జనవరి 04:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రిం చేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.

శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.

ఆర్%ఄ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.

భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశం అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా కలెక్టర్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయడానికి పటిష్ట ప్రణాళికల ద్వారా చర్య తీసుకుంటు న్నామని. జిల్లాలో 33 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని ప్రమాదాల నివారణకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు.

కళాశాలలో యువతకు రోడ్డు ప్రమాదాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం డ్రింక్ అండ్ డ్రైవ్, అవగాహన లేమి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం ప్రమాదాలు జరుగుతాయని, ప్రమాదాల నియంత్రణకు జిల్లా యంత్రాంగంతో అనేగా అవగాహన కార్యక్రమాల ద్వారా తోడ్పాటు అందించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని 2024 సంవత్సరంలో అధిక మొత్తంలో డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారినబడి ప్రాణాలు కోల్పోయి కుటుంబాల వీధిని పడే పరిస్థితి ఏర్పడుతున్నాయని రోడ్డు భద్రత మాసవత్సవం లో విస్తృతంగా పాల్గొని శాఖపరంగా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, జిల్లా

విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ,రెవిన్యూ పోలీస్, రవాణా,అధికారులతో పాటు మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.